RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 123 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం,నవంబర్,4,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 123 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday,November,4,2025 | PAGES : 8 RS : 4 /- |


# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం..

## 21 మంది దుర్మరణం....



### ఘటనా స్థలానికి వచ్చిన రాజకీయ నాయకుల ఘెరావ్

బస్సు, టిప్పర్ ఢీకొని 21 మంది మృతి
ఘటనా స్థలికి చేరుకున్న
రాజకీయ నాయకుల ఘెరావ్
రోడ్డు విస్తరణ పనులు చేపట్టలేదని ప్రజల ఆగ్రహం
నిరసనల మధ్యే వెనుదిరిగిన ఎమ్మెల్యే..

**చేవెళ్ల,తెలంగాణ దిశ :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న ఓ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతమంతా భీతావ హంగా మారింది. ప్రమాద స్థలాన్ని సందర్శించేందుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్యకు ప్రజల నుంచి నిరసన సెగ తగిలింది. ప్రమాదం జరిగిన చాలాసేపటి తర్వాత ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘటనా స్థలానికి రావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదంటూ ఎమ్మెల్యేను నిలదీశారు. గతంలో ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రజల నిరసనల మధ్యే ఎమ్మెల్యే కాలె యాదయ్య అక్కడి నుంచి వెనుదిరిగారు. అలాగే, చేవెళ్ల ఆసుపత్రి వద్ద మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని బాధితులు ఘెరావ్ చేశారు.





మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ప్రధాని

## మోదీ దిగ్భ్రాంతి

### రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా

**న్యూఢిల్లీ,నవంబర్,03:** మీర్జాగూడ ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేలు పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిస్తామన్నారు. కాగా.. ప్రమాదంలో వరకూ ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు, ముగ్గురు చొప్పున మరణిం చడంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అచేతనంగా పడి ఉన్న తమ వారిని చూసి ఆస్పత్రుల్లో బోరున విలపిస్తున్నారు. తాండూరు వడ్డెరగల్లీకి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించడంతో ఆ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### రోడ్లపై ప్రమాదాలు జరిగితే కాంట్రాక్టర్లకు జరిమానా - కేంద్రం

న్యూఢిల్లీ:దేశం ప్రధాన రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు జరిగితే, మరణాలు సంభవిస్తే ఆ రోడ్‌ను నిర్మించిన కాంట్రాక్టర్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఈమేంకు కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా హైవేలపై ప్రమాదాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. నిర్మించు, నిర్వహించు,బదలాయించు (బీవోటీ) విధానంలో నిర్మించిన జాతీయ రహదారులపై నిర్దేశిత మార్గంలో ఒక ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువ ప్రమాదాలు జరిగితే, సదరు కాంట్రాక్టర్లను బాధ్యులను చేసి, జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించా యి.బీవోటీ డాక్యు మెంట్‌ను సవరించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ కార్యదర్శి వి.ఉమాశంకర్ చెప్పారు.



జైపూర్‌లో మరో

## ఘోర ప్రమాదం

### ట్రక్ బీభత్సం.. 21 మంది మృతి..

జైపూర్:రాజస్థాన్‌లో మరో ఘోర ప్రమాదం జరిగింది. సోమవారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై డంపర్ ట్రక్ దూసుకెళ్లింది. ఐదుకిలోమీటర్ల మేర వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్లింది. ఈ ప్రమాదంలో 21మందికి పైగా మృతి చెందారు. యాభై మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 17కు పైగా వాహనాలు నుజ్జును జ్జయ్యాయి. జైపూర్ నగరంలోని హర్మదా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ డంపర్‌ట్రక్ బీభత్సం సృష్టించింది. అతి వేగంతో వచ్చిన డంపర్ ట్రక్ ముందుగా ఓకారును ఢీకొట్టింది. ఆతర్వాత పల్టీ కొడుతూ మరో రెండువాహనాలపై దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కార్లు, బైకులు, పాదచారులు అన్నీ డంపర్ ట్రక్ కిందపడి నుజ్జునుజ్జయ్యాయి. అయిన ప్పటికీ ట్రక్ డ్రైవర్ వాహనం ఆపకుండా ముందుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంతో అప్రమత్తమైన స్థానికులు క్షతగాత్రుల ను అ త్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో డంపర్ డ్రైవర్ మద్యం సేవించినట్లు సమాచారం. ఐదుకిలో మీటర్ల మేర అతను వాహనాలను ఢీకొంటూ ముందుకు సాగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 'డంపర్ ట్రక్ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడు. రోడ్డుమీద వాహనాల్ని ఢీకొట్టుకుంటూ వెళ్లాడు. వాహనాలు ప్రమాదానికి గురవుతున్నా ఆపకుండా ముందుకు వెళ్లాడని' వారు పేర్కొన్నారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం



### ఎన్నికల వ్యూహాలు పకడ్బందీగా ఉండాలి : టీపీసీసీ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్‌లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశమై, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు చేశారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.."ఇది చాలా కీలకమైనసమయం. ఈ వారం రోజులుఎన్ని కల ఫలితాలను నిర్ణయించే రోజులు. ప్రతి నాయకుడు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి. చిన్ననిర్లక్ష్యం కూడా చేయకూడదు,"అని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలుగా సీఎంరేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. "మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తే, మన విజయాన్ని ఎవరూ ఆపలేరు," అని ఆయన అన్నారు అలాగే, ఇంటింటి ప్రచారం, వీధి స్థాయి ప్రచారం లోపార్టీ నాయ కులు మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ప్రజలను కాంగ్రెస్ వైపు ఎలా నడిపించాలో మీకు బాగా తెలుసు.గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభ్యర్థిలా పని చేయాలి. ఫలితం మనకు అనుకూలంగానే వస్తుంది..

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

### అధికారులకు కీలక ఆదేశాలు



రంగారెడ్డి ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి..
సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశం
క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచన
గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి
ప్రమాదంపై మంత్రి పొన్నం, ఏపీ నేతలు పవన్, లోకేశ్ స్పందన
మృతుల కుటుంబాలకు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ సానుభూతి

**చేవెళ్ల,తెలంగాణ దిశ :** రంగారెడ్డి జిల్లాలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వార్త తెలియగానే ఆయన తక్షణమే స్పందించి,సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఉన్నతాధికారులను సూచించారు. క్షతగాత్రుల ప్రాణాలు కాపాడటమే ప్రథమ కర్తవ్యమని సీఎం స్పష్టం చేశారు. గాయపడిన వారిని వెంటనే హైదరాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించి,అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీలను ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరారు. బాధితుల కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరిస్థితి విషమంగా ఉన్న వారిని కాపాడేందుకు నిపుణులైన వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనను ఒక 'హెల్త్ ఎమర్జెన్సీ' తరహాలో పరిగణించి, అత్యధికప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయనవెంటనే ఆర్టీసీ ఎండీనాగిరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆర్టీసీఅధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకోవాలని ఆదేశించారు. మరోవైపు, ఈదుర్ఘటనపై ఆం ధ్రప్రదేశ్‌ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైనవైద్యసేవలుఅందించాలని తెలం గాణ ప్రభుత్వాన్ని పవన్ కల్యాణ్ కోరారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు నారా లోకేశ్ పేర్కొన్నారు.

## సీఎస్‌ల క్షమాపణలు.. మళ్లీ 'సుప్రీం' సమన్లు...



**న్యూఢిల్లీ,నవంబర్,03:** వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు ఎదుట హాజరైన పలు రాష్ట్రాల సీఎస్‌లు సోమవారం క్షమాపణలు తెలియజేశారు. కోర్టు ఉత్తర్వుల అమలు నేపథ్యంతో సకాలంలో అఫిడవిట్లు దాఖలు చేయకపోవడంపై వివరణలు ఇచ్చారు. అయితే ఈ వ్యవహారంలో స్పష్టత లేకపోవడంతో మరోసారి అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు సమన్లు జారీ చేసింది.

## ఎమ్మెల్యేపై దాడికి యత్నం..!

**చేవెళ్ల,తెలంగాణ దిశ :** చేవెళ్ల మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. సహాయక చర్యలు కొనసాగుతుండడంతో మృతులసంఖ్య మరింత పెరగొచ్చని అధికారులు అంటున్నారు. తా జాగా ఘటనాస్థలికి వెళ్లిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తలిగింది.రోడ్డు విస్తరణ ఎందుకు చేపట్టలేకపోయారు? అంటూ స్థానికులు ఆయన్ని నిలదీశారు. చేవెళ్ల? ఘటనా స్థలంలో సోమవారం ఉదయం స్థానికులు ఆందోళన చేపట్టారు. జాతీయ రహదారిపై ఇప్ప టిదాకా రోడ్డు విస్తరణ చేపట్టకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతు న్నాయని ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీశారు.





## సర్వేలను మేం పట్టించుకోం.. కిషన్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియా ప్రతినిధులతో సోమవారం చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో మాకు టీడీపీ మద్దతు ఉందని స్పష్టం చేశారు. టీడీపీ ఒక్కటే కాదని.. ఎన్డీఏ కూటమిలోని పార్టీలన్నీ తమకు మద్దతు ఇస్తున్నాయని చెప్పారు. ఎన్నికల వేళ తాము ఎప్పుడూ సర్వేలు చేయించుకోలేదని..
తాము సర్వేలను నమ్మే బ్యాచ్ కాదని.. ఇంటింటి ప్రచారాన్ని, బీజేపీ కేడర్‌ను నమ్ముతామని అన్నారు. 2023లో టికెట్ ఇస్తే గెలువని అజార్‌కు మంత్రి పదవి ఇచ్చారని విమర్శించారు. ఇది చేస్తాం.. అది చేస్తాం.. అని అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం మాకు చేతకాదని.. చేసే పనులే చెప్తామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎవరు మాట్లాడినా.. బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.



# జనవాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు యత్నాన్ని నిరసిస్తూ ధర్నా..

- ఆగ్రహం వ్యక్తం చేసిన సత్యనారాయణ కాలనీ వాసులు...
- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా
- కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు







**నాగారం, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**జనవాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటుకు యత్నాన్ని నిరసిస్తూ సోమవారం నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీకి చెందిన కాలనీవాసులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. మున్సిపల్, హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మిస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. కాలనీ ప్రధాన రహదారి అనుకొని ఉన్న సర్వే నెం. 133 లోని ప్లాట్ నెంబర్ .5 నుంచి 9 వరకు సుమారు 1600 గజాల స్థలంలో అక్రమంగా షెడ్డు నిర్మిస్తున్నారని ఫిర్యాదు చేశారు. కాలనీవాసుల ధర్నాకు బిజెపి మద్దతు ప్రకటించింది. బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షులు కొండబోయిన నాగరాజు, సత్యనారాయణ, కాలనీ ప్రెసిడెంట్ మధు సూదన్ రెడ్డి, అన్నంరాజు శ్రీనివాస్, నాగరాజు, రెడ్యా నాయక్, కరుణాకర్ రెడ్డి, పుండరీకం, వెంకటేశ్వర రావు, కాలనీవాసులు మహిళలు తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల శాంతిభద్రతలకు వివాదం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాగుబోతుల వీరంగం వల్ల చిన్న పిల్లలు మహిళలు బయటకు వచ్చే పరిస్థితి ఉండదన్నారు. కాలనీలో సుమారు 400 కుటుంబాలు నివసిస్తున్నాయని, సమీపంలోనేమహనీయులు ఎన్టీఆర్, దొడ్డి కొమురయ్య విగ్రహాలు, కృష్ణవేణి స్కూల్, ప్రైవేట్ హాస్పిటల్స్ఉన్నాయని వారు అన్నారు. వీటన్నిటి మధ్యలో అధికారులు మద్యం షాపును ఎలా జారీ చేశారని కాలనీ వాసులు ప్రశ్నించారు. కాలనీ మధ్యలో మద్యం షాపు పెడితే మా పిల్లల భవిష్యత్తు ఏమిటని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో అశాంతి పెరుగుతుందని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు ఒక్కసారి వచ్చి పరిస్థితులను గమనించాలని కోరారు. తక్షణమే ఈ నిర్మాణాన్ని ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని బాధితులు హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, శైలజ దంపతులకు విశేష ఆశీర్వచనం



శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతిని సైనిక్ పురిలో శ్రీ విజయ గణపతి దేవాలయంలో కుంభాభిషేకం సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వివిఎస్ఎస్. ప్రభాకర్, నూతలపాటి శైలజ దంపతులు స్వామి వారిని కలిసి విశేష ఆశీర్వచనం పొందారు.

(సైనిక్ పురి, తెలంగాణ దిశ)

## ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది : ఎమ్మెల్యే



రంగారెడ్డి జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసిందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు.

(కాప్రా, తెలంగాణ దిశ)

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం ఖాయం

- మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి సునీత రావు







**జూబ్లీహిల్స్, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయమని మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి సునీతరావు స్పష్టం చేశారు. సోమవారం నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ మహబూబా ఫంక్షన్ హాల్ లో మహిళ స్వయం సహాయక గ్రూపుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సివిల్ సప్లై, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో నవీన్ యాదవ్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు ఖాయమైందని సునీతరావు ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ గెలుపు ద్వారా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. నవీన్ యాదవ్ రెండు వేల మందికి మహిళా సోదరీమణులకు శ్రీ మంతాలు చేసి చేశారని కొనియాడారు. ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కాకముందే సేవా తత్వంతో పనిచేస్తూ బస్తీలలో ఏ సమస్యలు వచ్చినా పరిష్కారం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మహిళల పట్ల అపారమైన గౌరవంతో పనిచేశారని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సునీత రావు ఓటర్లను కోరారు. బిజెపి, బిఆర్ఎస్ కల్లబొల్లి మాటలను నమ్మవద్దని ఆమె అన్నారు. జూబ్లీహిల్స్ లో గత పది సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం పనిచేసే నాయకుడు నవీన్ యాదవ్ గెలిపించాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతుందన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం..

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు

జయశంకర్ : కోర్టులో పనిచేసే న్యాయవాదులు, ఉద్యోగులు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ... ఆధునిక యుగంలో
బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. బి.పి, షుగర్, ఈ.సి.జి మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, మేడికవర్ హాస్పిటల్, శరత్ కంటి హాస్పిటల్ డాక్టర్లు సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ప్రతి సోమవారం అన్న ప్రసాద వితరణ





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లుసంఘం అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజావాణి కార్యక్రమంతో పాటు కలెక్టర్ కార్యాలయంలో వివిధ పనుల నిమిత్తం వచ్చే రైతులు, వివిధ వర్గాల ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. కష్టాలతో కలెక్టరేట్ కు వచ్చే వారి కోసం ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో రైతు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. కలెక్టర్ కార్యాలయానికి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారులను కలిసేందుకు రైతులు, కార్మికులు వివిధ రకాల ప్రజలు ఎంతో మంది వచ్చి పోతున్నారని తెలిపారు. వారికి ఎంతో కొంత సాయం అందించాలని వారిలో కొంతమంది కడుపైన నింపాలనే మానవతా దృక్పథంతో భారతరత్న అవార్డు గ్రహీత, హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఆదర్శంగా తీసుకొని రైతు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. సోమవారం సుమారు వంద మందికి అన్న ప్రసాద వితరణ అందించినట్లు ఆమె వివరించారు. ఇలాంటి పుణ్య కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తే మరి కొంతమందికి అన్నదానం అందిస్తామని తెలిపారు. అనంతరం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, అటువంటి పుణ్య కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. రైతు అన్న ప్రసాద వితరణ కోసం విరాళాలు ఇవ్వదలచిన వారు 90320 88236 లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు పంతుల శ్రీనివాస్, దావత్ అరుణ్ కుమార్, నరేష్, అంబాల విష్ణు, రెహమాన్, మల్లేష్ అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి





**నాగారం, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో దసరా వారిగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం దత్త సాయి పేస్ 2 కాలనీలో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట రెడ్డితో కలిసి డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంది అన్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధీర్, నాయకులు కేశవ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల పరిశీలన





**చర్లపల్లి, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని పుకట్ నగర్ లో సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలమ్మ, యాదయ్య, బస్వయ్య, ఆనంద్ రాజు, గణేష్, నర్సింహా, రమేశ్, రాజు, బాల్ రాజు, కోటేశ్, రవి, అనిల్ కుమార్, రెడ్డి నాయక్, వినయ్, శేఖర్, రామ్, సురేష్, శ్రీనివాస్ నాయక్, లోకనాథ్, రాజశేఖర్, మధు, రఘు, హరీష్, నాగరాజు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

- కీసర విద్యుత్ డిఈ తాళ్లపల్లి లింగయ్య





**నాగారం, నవంబర్ 03, (తెలంగాణ దిశ) :**విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని విద్యుత్ శాఖ కీసర డిఈ తాళ్లపల్లి లింగయ్య అన్నారు. సోమవారం నాగారంలోని డిఈ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్తు వినియోగదారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కీసర విద్యుత్ ఎడిఈ సిహెచ్. నందకుమార్, విజయ్ కుమార్ రెడ్డి,యారో ఘట్కేసర్ అకౌంట్ ఆఫీసర్ రవీందర్, కీసర ఏఈ ఎ. రాజేంద్రప్రసాద్, మురళీకృష్ణ, రాజ్ కుమార్, సాంబశివరావు, హరినాథ్, యశ్వంత్, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీసర విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలువురు వినియోగదారులు వివిధ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగాడివిజనల్ ఇంజనీర్ తాళ్లపల్లి లింగయ్య మాట్లాడుతూ విద్యుత్ వినోదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా బస్తీ బాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# వైద్య చరిత్రలోనే అరుదైన అద్భుతం

## 30 ఏళ్లకు శిశువుగా మారిన పిండం..




సాధారణంగా సహజంగా సంతానం కలగని దంపతులు తల్లిదండ్రులుగా మారాలనుకుంటే, ఐవీఎఫ్ (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) విధానాన్ని ఆశ్రయిస్తారు. ఈ ప్రక్రియలో భార్య అండాలు, భర్త వీర్యకణాలతో ప్రయోగశాలలో ఫలదీకరణ చేసి ఏర్పడిన పిండాన్ని గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. కొన్ని సందర్భాల్లో, పిండాన్ని వెంటనే ప్రవేశపెట్టకుండా దీర్ఘకాలిక భద్రత కోసంప్రత్యేకమైన విధానంతో శీతలీకరిస్తారు. సాంకేతికంగా వీటిని సంవత్సరాల పాటు నిల్వచేయడం సాధ్యమే. దీనిని క్రయోప్రిజర్వేషన్ అంటారు. ఈ విధానం ద్వారా పిండాలను −196 డిగ్రీల సెల్సియస్ వద్ద ద్రవ నత్రజనంలో నిల్వ చేస్తారు. సాంకేతికంగా పిండాలను పదేళ్లకుపైగా, ఎలాంటి నష్టమూ లేకుండా భద్రంగా నిల్వ చేయడం సాధ్యమే. కొన్ని సందర్భాల్లో, 20-30 ఏళ్లపాటు కూడా విజయవంతంగా నిల్వ చేసిన ఉదంతాలు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా అమెరికాలో ఓ అద్భుతమైన ఘటన జరిగింది. దాదాపు 30 సంవత్సరా లుగా శీతలీకరించబడి ఉన్న ఓ పిండం మగ శిశువుగా జన్మించిందిఒహా యోకు చెందిన లిండ్సే, టిమ్ పియర్స్ అనే దంపతులు, ఏడేళ్లుగా సంతానం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో పిండ దత్తత వైపు అడుగులు వేశారు.

# సంపాదకీయం

## అభద్రత..!?

సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కోటి ఆశలతో ఆ రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని స్థితి నెలకొంటోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితం చేసిన ప్రకటన ఈ పరిస్థితికి తాజా నిదర్శనం. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట! ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు! దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ) ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను ఆ సంస్థ చెబుతోంది. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఏమైనప్పటికీ, సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై గళం విప్పాలి!



# నాగారం మున్సిపల్ లో అన్నీ అక్రమాలే

- అందిన కాడికి దండుకుంటున్న కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి...
- నేనింతే..! డోంట్ కేర్ అంటూ.. నాకు కమిషనర్ అండదండలు ఉన్నాయి..?
- నిర్మాణాలు అవుతున్నాయి అంటే చాలు క్షణాల్లో వాలిపోతున్న చైన్ మెన్లు...
- ఒక అక్రమ నిర్మాణ దారుని నుంచి లక్షల్లో వసూలు చేసిన చైన్ మెన్..?
- నాగారం మున్సిపల్ లో చైన్ మెన్ వెంకట్ ఆగడాలకు అంతే లేదా..?
- అక్రమ షెడ్ల నిర్మాణాలపై కమిషనర్ అండదండలతో రెచ్చిపోతున్న చైన్ మెన్ వెంకట్..?
- అక్రమ నిర్మాణదారులు చైన్ మెన్ వెంకట్ ను కాల్వాల్సిందే..!?
- కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిణి కనుసన్నల్లో లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్న చైన్ మెన్ వెంకట్..
- చైన్ మెన్ వెంకట్ ఏకంగా షెడ్లను తన ఆధీనంలోనే డీల్ చేసుకుంటున్న వైనం...
- కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారిణి అధికారాలను, విధులను వెంకట్ నిర్వహిస్తూ గుట్టు చప్పుడు కాకుండా లక్షల్లో వసూళ్లు...
- రాంపల్లి ఆర్ఎల్ నగర్ మెయిన్ రోడ్డు అక్రమ షెడ్ నిర్మాణాల్లో చైన్ మెన్ వెంకట్ చేతివాటం..!?
- కాసులు ముట్టాయిగనకే సమయాన్ని నెట్టుకొస్తున్న వైనం..
- టిపిఓ చెబుతూనే ఉంటుంది.. చైన్ మెన్ వింటూనే ఉంటాడు. ఇదంతా ఒక డ్రామా...
- మున్సిపల్ లో పనిచేస్తున్నారు గాని డ్రామా కంపెనీలో పని చేస్తే ఇంకా బాగా సంపాదించే వారు..!?

వెంకట్ ఫైల్ ఫోటో

**నాగారం, నవంబర్ 02, (తెలంగాణ దిశ):** నరం లేని నాలిక ఏదో అంటే బుద్ధిలేని జీవితం కాసులకు కక్కుర్తి పడుతుందన్నట్టుగా.. ఇక్కడ పనిచేస్తున్న చైన్ మెన్ వెంకట్, టిపిఓ తో కలిసి జోరుగా దందాలు నడిపిస్తున్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో ఎవరైనా కొత్తగా నిర్మాణాలు చేపడితే చాలు మున్సిపల్ అధికారుల అవినీతికి హద్దే ఉండదు. లక్షల్లో కాసులు గుమ్మరించందే సదరు టౌన్ ప్లానింగ్ అధికారి దగ్గర నుంచి చైన్ మెన్ దగ్గర వరకు కరెన్సీ కట్టల వాసన చూడాల్సిందే... నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి ఆర్ ఎల్ నగర్ మెయిన్ రోడ్డు అక్రమ షెడ్ నిర్మాణం.... ఇలా ఒకటేమిటి అనేక అక్రమ నిర్మాణాల్లో మునిసిపల్ అధికారుల చేతివాటం లక్షల్లో సంపాదన తెచ్చిపెడుతుంది. ఇందులో అంత కొత్తేమి ఉంది అని అనుకుంటారేమో... టౌన్ ప్లానింగ్ అధికారిని ప్రశ్నిస్తే కింది అధికారులకు చెప్పాను ఆగండి అంటూ ఎంచక్కా మాటలు వల్లిస్తూ సమయాన్ని దాట వేస్తుంది. అదే చైన్ మెన్ వెంకట్ ప్రశ్నిద్దామంటే కూర్చున్న కుర్చీ మీది నుండి కూడా దిగడు.. ఎందుకంటే ఉద్యోగం చిన్నది అయినా మున్సిపల్ కమిషనర్ హోదా కలిగిన చైన్ మెన్ వెంకట్ అక్రమ వసూళ్లలో బాగా చెయ్యి తిరిగిన సిద్ధహస్తుడిగా తన అనుభవాన్ని అంతా క్రోడీకరించి నాగారం మున్సిపల్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు అండగా కొమ్ము కాస్తున్నారు. ఇక ఇదే నాగారం మున్సిపాలిటీలో ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ పట్టుబడిన వర్క్ ఇన్ స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి జరుగుతుందనే ఆరోపణలు గుప్పుగా వినబడుతున్నాయి. నాగారం మున్సిపాలిటీలో పనిచేస్తున్న కింది స్థాయి అధికారుల అడ్డదారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇది ఇలాగే కొనసాగితే స్థానికులు ఏసీబీ అధికారులకు సమాచారం అందించే యోచనలో ఉన్నారు. ఇందు కోసం కొంతమంది మూకుమ్మడిగా సమయుత్తమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు చైన్ మెన్ లపై ఏసీబీ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. వీళ్లను చట్ట పరంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 03 Nov 2025 - Page 1, Cell No: 99511 36595

# ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్,తెలంగాణ దిశ :** మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడడంతో చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రాంతాల నుండి మహబూబాబాద్ పట్టణానికి ప్రజలు అధికముగా రాకపోకలు నిర్వహించగా వాహనల రద్దీ ఏర్పడడం జరుగుతుంది. వాహనములు అధిక సంఖ్యలో తిరుగుతున్నను ట్రాఫిక్ నియమ నిబంధనలు పూర్తిస్థాయిలో తెలియక పోవడంతో కూడలి ప్రాంతంలో ఎదురుగా, ప్రక్కనుండి, వచ్చే వాహనాలను గమనించక తొందరగా గమ్యాన్ని చేరుకోవాలనే లక్ష్యంతో, తొందర తొందరగా వాహనాలను నడుపుతూ కూడలల్లో వచ్చే వాహనాలను గమనించక గతంలో ప్రాణాలు కోల్పోవడం జరిగింది. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి గాను గత కలెక్టర్ల చోరువతో సిగ్నల్ పాయింట్ వ్యవస్థను కొన్ని సెంటర్లలో మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎమ్మెల్యే, ఎస్పి, చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందించి ప్రమాదాల నివారణ కొరకు వివేకానంద సెంటర్, నర్సంపేట బైపాస్, ఇల్లందు బైపాస్, ముత్యాలమ్మ గుడి వద్ద , మూడు కోట్ల సెంటర్, అండర్ బ్రిడ్జి ప్రాంగణం, మరియు ముఖ్యమైన కూడళ్ళలో తక్షణమే సిగ్నల్ పాయింట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలందరి తరపున కోరడం జరుగుతుంది.

# వైజాగ్ చుట్టూ పార్టీల చక్కెర్లు!

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామా లు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి. జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యా నికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్ప టికీ విశాఖపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది. 2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా. ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన. ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

# అడవి దారిలో నడిచి.. అంగన్‌వాడీ నడిపి



మొన్నీమధ్య 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆఫీసుకు ప్రతిరోజూ విమానంలో ప్రయాణిస్తున్న మహిళ గురించి వార్తల్లో వచ్చింది. ఆమె వృత్తినిబద్ధతను అందరూ కొనియాడారు. లక్షల్లో జీతం సంపాదిస్తున్న ఆమె జీతంలో చాలా భాగం ప్రయాణానికే ఖర్చు పెడుతోందని ఆశ్చర్యపోయారు. అయితే ఇప్పుడు మనం చెప్పుకుంటున్న అన్నాలక్ష్మి అనే మహిళ అంత జీతం అందుకోవడం లేదు. అంతెత్తున విమానంలోనూ ప్రయాణించడం లేదు. చిన్నార్ వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉన్న మారుమూల థయన్నకుడి గ్రామ అంగన్వాడీ కార్యకర్తగా రూ.12,500 జీతానికి ఆమె పనిచేస్తోంది. 17 ఏళ్లుగా ఆ కేంద్రంలో పిల్లలకు విద్య చెప్పేందుకు ఆమె ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తోంది. ఆ దారిలో 6 కిలోమీటర్ల మేర రహదారే లేదు. వన్యమృగాలు ఏ వైపు నుండి వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

మొన్నీమధ్యే ఫిబ్రవరి 6న ఓ గిరిజనుడిని అడవి ఏనుగు దాడి చేసి చంపేసింది. ఈ ఘటన జరిగిన తరువాత కూడా అన్నాలక్ష్మి ఆ దారి గుండానే ప్రయాణించింది. పదిరోజుల క్రితం, ఆ వ్యక్తిని చంపిన ఏనుగు అన్నాలక్ష్మిని కూడా వెంబడించింది. ఎలాగోలా దాన్ని నుండి తప్పించుకుని మరుసటి రోజు మళ్లీ యథావిధిగా తన ప్రయాణాన్ని కొనసాగించింది ఆమె.

'2007లో 21 ఏళ్ల వయసులో అంగన్వాడీ కార్యకర్తగా ఇక్కడికి వచ్చాను. ఈ ప్రాంతంలోని గిరిజనులు నా జీవితంలో భాగమైపోయారు. మా ఇంటి నుండి అంటే పల్లానాడు నుండి ఉదయం 6:45కి బయల్దేరతాను. మరయూర్ టౌన్ నుండి చిన్నర్ కేంద్రానికి చేరుకుంటాను. అక్కడికి నుండి అంగన్వాడీకి వెళ్లేందుకు మొత్తం 16 కిలోమీటర్లలో 6 కిలోమీటర్లు అడవిగుండా ప్రయాణించాలి. ఇదొక్కటే దారి. తిరిగి మళ్లీ 5 గంటలకు నేను ఇంటికి చేరేవరకు నా ఫోను సిగల్స్ కూడా పనిచేయవు. అంటే మార్గమధ్యంలో నాకు ఏదైనా ప్రమాదం జరిగినా బయట వ్యక్తులకు వెంటనే తెలియదు' అని అన్నాలక్ష్మి తన రోజువారీ దినచర్య గురించి చెబుతున్నారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఈ దారిలో ప్రయాణి స్తున్న అన్నాలక్ష్మి అక్కడి గిరిజన కుటుంబాల్లో ఒకరిగా మారిపో యారు. వారితో మాట్లాడుతూ వన్యప్రాణుల కదలికలు, తప్పించుకో వడం వంటి ప్రాణరక్షణ చర్యలను తెలుసుకున్నారు. 'గిరిజనుల నుండి పొందిన ఆ అవగాహనతో జంతువుల పాదముద్రలు గమనిస్తూ వెళతాను. అయినా దాడి జరుగుతూనే ఉంటుంది. నా సహాయకురాలు అల్ఫోన్సాతో వెళు న్నప్పుడు మొన్నీమధ్యే ఓ అడవి ఏనుగు మమ్మల్ని వెంబడించింది. చెట్ల చాటున, రాళ్ల మాటున దాక్కుని ఎలాగోలా దాన్నినుండి తప్పించుకున్నాం' అని ఇటీవల జరిగిన ప్రమాదం గురించి ఆమె గుర్తుచేసుకున్నారు.

సాధారణంగా గిరిజన ప్రాంతాల్లో చదువు నేర్చుకునేందుకు పిల్లలను బడికి పంపరు. ఈ విషయం గురించి అన్నాలక్ష్మి తన అనుభవాన్ని ఇలా పంచుకున్నారు. 'ఇక్కడి ప్రజలు తమ పిల్లలను ఓ గుడ్డలో చుట్టుకుని వీపుకి తగిలించుకుని తాము పనిచేసే చోట్లకి తీసుకెళ్లిపోయేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారింది. తల్లులతో అడవిలోకి వెళ్లేకంటే నాతో స్కూలుకి రావడానికే పిల్లలు ఇష్టపడుతున్నారు' అని అన్నాలక్ష్మి గర్వంగా చెప్పారు.

ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న అన్నాలక్ష్మి ఇప్పుడు ఇద్దరు బిడ్డల తల్లి. ఒకపక్క ఇంటిని చూసుకుంటూ, పిల్లల సంరక్షణ చేస్తూ ప్రమాదకర పరిస్థితిల్లో ఉద్యోగం చేయడం అంత ఆషామాషీ కాదు. '2016లో ఇంటికి తిరిగివస్తుండగా రోడ్డు యాక్సిడెంట్ జరిగింది. నేను మరయూర్ టౌన్ ఆస్పత్రిలో చేరిన సాయంత్రానికి గాని మా కుటుంబసభ్యులకు తెలియలేదు.

## ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ :** భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలోకూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపిం చుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది.ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయిం చుకున్నారు. తెలంగా ణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తు న్నారు. సరిగ్గా మూడు రోజులక్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు.

ఆ తర్వాత ఒకసారి అస్వాస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు.రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్య క్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది.

వెంటనే అనుమానం వచ్చి.. రమేష్ మృతదేహం మీద ఉన్న పూలమాలలు మొత్తం తీయించారు. అతని పేరు పెట్టి పిలువగా కనురెప్పలు కదిలించినట్టు కనిపించింది. వెంటనేఅతడిని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన గంట తర్వాత రమేష్ కళ్ళు తెరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి నుంచి నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డి తన అంతరం గికులతో చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు.

ఈ సంఘటన తర్వాత రాజకీయాభిమానం కూడా ఒక్కోసారి ప్రాణాలు కాపాడుతు ందని నిరూపితమైంది. నిరంజన్ రెడ్డి ఆ సమయానికి రాకపోతే.. రమేష్ చాతి మీద ఉన్న పచ్చబొట్టు చూడకపోతే.. అతడు బతికే వాడు కాదు. బతికి ఉండగానే చితిమంటల్లో కాలేవాడు. అందుకే అంటారు భూమిమీద నూకలు ఉంటే స్మశానం వెళ్ళినా సరే తిరిగి వస్తారని.. రమేష్ విషయంలో అదే నిరూపితమైంది. ఎందుకంటే అతడికి భూమ్మీద నూకలు ఉన్నాయి.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

**గుంటూరు,తెలంగాణ దిశ :** ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు.

తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్ళగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది.

వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ సామాజిక వర్గానికి చెందిన కొడాలి నానికి మంత్రి పదవి ఇచ్చారు. కానీ విస్తరణలో భాగంగా తీసేసారు. వల్లభనేని వంశీ మోహన్ లాంటి నేతలు వైసీపీలోకి ఫిరాయించారు. కరణం బలరాం వంటి సీనియర్ను ప్రలోభ పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. దేవినేని అవినాష్ వంటి నేతకు ప్రోత్సహించారు. అయితే అదే సమయంలో కమ్మ సామాజిక వర్గం మూలాలపై దెబ్బ తగలడంతో వారు వీటిని పరిగణలోకి తీసుకోలేదు. ఒకరిద్దరు నాయకుల తప్ప కమ్మ సామాజిక వర్గాన్ని తొక్కేసారన్న ఆరోపణలను మూటగట్టుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డికి దీని పర్యవసానాలు తెలిసాయి. అందుకే దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.వల్లభనేని వంశీని పరామర్శించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో చాలామందికి నచ్చలేదు. కొంతమంది సీనియర్లకు కూడా ఇది మింగుడు పడలేదు. గత ఐదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెంచడానికి వల్లభనేని వంశీ లాంటి నేతలు కారణం. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపడంతో పాటు కమ్మ సామాజిక వర్గానికి అండగా నిలిచారన్న అంశం ముఖ్యం. దానిని గుర్తించిన జగన్మోహన్ రెడ్డి వల్లభనేని వంశీని పరామర్శించారు. అటు తన వెంట కొడాలి నానితో పాటు దేవినేని అవినాష్ ను పెట్టుకున్నారు. చంద్రబాబు,తన కుమారుడు ఎదగాలన్న కోణంలోనే ఆలోచిస్తున్నారని.. కమ్మ సామాజిక వర్గంలో ఇతర నేతల ఎదుగుదల వారికి ఇష్టం లేదని వ్యాఖ్యానించారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇదంతా కమ్మ సామాజిక వర్గం మద్దతు కోసమేనని ప్రచారం నడుస్తోంది. మద్దతు తెలపక పోయినా పర్వాలేదు కానీ.. కమ్మ సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని శత్రువుగా చూడకుండా చేయాలన్నదే జగన్ ప్లాన్ గా తెలుస్తోంది.

## లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే..!

ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు.పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ఇరాన్ మరింత ఆజ్యం పోస్తుందా? అందులో భాగాంగానే తాజాగా అణు పరీక్షలు నిర్వహించిందా? రాత్రి ఇరాన్, ఇజ్రాయెల్ భూభాగాల్లో దాదాపు ఒకే సమయంలో భూకంపం సంభవించడం ఈ అనుమానాలకు మరింత తావిస్తోంది.స్థానిక కాలమాన ప్రకారం రాత్రి 10.45 నిమిషాలకు ఇరాన్ లోని అరదాన్ నగర సమీపంలో సంభవించిన భూకంపం తీవ్రత 4.5గా నమోదు అయ్యింది. అక్కడికి 110కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో కూడా ఈ ప్రకంపనలు వచ్చాయని అమెరిక భౌతిక సర్వే విభాగం ధ్రువీ కరించింది.



# బహుజనులపై బహురూపులు

'ఆర్డినెన్స్' అంటేనే తాత్కాలికం. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు, కేంద్రంలో పార్లమెంట్‌లో సమావేశాలు జరుగుతున్న సమయంలో కాకుండా ఇతర సమయంలో ఏదైనా నిర్ణయం తీసుకొని దాన్ని అమలుచేయవలసి వచ్చినప్పుడు ఆర్డినెన్స్ రూపంలో ఒక బిల్లును తీసుకువస్తారు. ఆ తర్వాత ఆ బిల్లును పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేసుకుంటారు. లేకపోతే ఆ ఆర్డినెన్స్ అక్కడికే రద్దవుతుంది. ఆ ఆర్డినెన్స్ అమల్లోకి రావాలంటే రాష్ట్రంలో గవర్నర్, కేంద్రంలో రాష్ట్రపతి ఆమోద ముద్ర తప్పనిసరి. అత్యవసర సందర్భాల కోసం రాజ్యాంగం కల్పించిన ఇలాంటి ఓ తాత్కాలిక వెసులుబాటుతో అత్యంత కీలకమైన బీసీ రిజర్వేషన్లకు ముడిపెట్టింది రేవంత్ సర్కార్. ఆర్డినెన్స్ తీసుకువచ్చి స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని చెప్తున్నది. ఇది మరోమారు బీసీలను మోసపుచ్చడమే. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లోనే స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రెండు వేర్వేరు బిల్లులను ఆమోదించి, వాటి ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. అవింకా ఆయన దగ్గరే పెండింగ్‌లో ఉన్నాయి. మళ్లీ అదే తరహా బిల్లును ఆర్డినెన్స్ రూపంలో కాంగ్రెస్ తీసుకువస్తే అసలు గవర్నర్ ఆమోదిస్తారా అన్నది మొదటి ప్రశ్న.

ప్రస్తుతం దేశంలోని రాజకీయ పరిస్థితులను గమనించినట్టయితే బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, కేంద్రానికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న ఘటనలను మనం చూస్తూనే ఉన్నాం. తమిళనాడులో ఆర్ఎన్ రవి, పశ్చిమబెంగాల్‌లో ఆనంద్ బోస్, కేరళలో ఆరిఫ్ ఖాన్%ౌ% బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో అక్కడి ప్రభుత్వాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు రాజకీయ లబ్ధి చేకూర్చే బీసీ రిజర్వేషన్ బిల్లును గవర్నర్ ఆమోదిస్తారా? ఆమోదించరని తెలిసే కాంగ్రెస్ 'మేం బిల్లులను ఆమోదించి పంపాం, అంతా కేంద్రం చేతుల్లోనే ఉంది' అని చేతులు దులిపేసుకొనే ప్రకటనలు చేసింది. అయితే, హైకోర్టు మూడు నెలల్లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో మళ్లీ ఆర్డినెన్స్ అంటూ హంగామా చేస్తున్నది. తాత్కాలికమైన ఆర్డినెన్స్ ద్వారా సుప్రీం తీర్పునకు విరుద్ధంగా కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లను ఎలా పెంచుతుందో వారికే తెలియాలి. రిజర్వేషన్లపై ఇందిరా సహానీ కేసులో సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి ఇక్కడ మరో అత్యంత కీలకమైన విషయం. ప్రస్తుతం తెలంగాణలో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నా యి. బీసీలకు అటూఇటుగా 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. రిజర్వేషన్ గణాంకాలు కొంత సంక్లిష్టంగా ఉన్నా సుప్రీం కోర్టు విధించిన పరిమితికి లోబడే అమలవుతున్నాయి. అయితే, కాంగ్రెస్ చెప్తున్నట్టు బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచితే రిజర్వేషన్లు 50 శాతం పరిధిని దాటిపోతాయి. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం. తెలంగాణ సాధించుకున్న తర్వాత ఇక్కడి బలహీన వర్గాలకు న్యాయం జరుగాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భావించారు. పంచాయతీ ఎలక్షన్లలో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని చర్చ చేసి చట్టం కూడా తీసుకువచ్చారు. ఆ చట్టం ప్రకారం 34 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని, మొత్తం రిజర్వేషన్ 61.19 శాతం ఇవ్వాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ, దీనిపై సంగారెడ్డి జిల్లాకు చెందిన స్వప్న రెడ్డి అనే సర్పంచ్, గోపాల్‌రెడ్డి అని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు (వీరిద్దరూ కాంగ్రెస్ నాయకులే) హైకోర్టును ఆశ్రయించారు. రిజర్వేషన్ 50 శాతం దాటవద్దని హైకోర్టు కొట్టేసింది. అయినా,బీసీల మీద ఉన్నకమిట్‌మెంట్‌తోకేసీఆర్ 'గతంలో ఉన్నదే మాకు ఇవ్వండి' అని సుప్రీం కోర్టుకు అప్పీల్‌కు వెళ్లారు.

ఇక కాంగ్రెస్ వాదించే మరో అంశం ఏమంటే.. రాజ్యాంగంలోని 9వ షెడ్యూలు. 'మేం చేసిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేరిస్తే చాలు. ఇక కోర్టు వాటిని ముట్టుకోదు. బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఆ పని చేయాలి' అంటూ నెపాన్ని పక్కకు నెడుతున్నది. కానీ, ఏ చట్టమైనా, అది 9వ షెడ్యూల్‌లో ఉన్నా, రాజ్యాంగ విరుద్ధమైనదని భావిస్తే న్యాయ సమీక్షకు వెళ్లాల్సిందే. 9వ షెడ్యూల్‌లో ఉన్న చట్టాలను కూడా సమీక్షించే అధికారం తమకు ఉన్నదని సుప్రీం కోర్టు 2007లో 'ఐఆర్ కోయెలో వర్సెస్ తమిళనాడు' కేసులో స్పష్టం చేసింది. అంటే, కాంగ్రెస్ చేస్తున్న వాదన అంతా బూటకమే.

గతంలో హైకోర్టు మొట్టికాయలు వేసిన కారణంగా రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఐఏఎస్ బూసాని వెంకటేశ్వర్‌రావు చైర్మన్‌గా బీసీ డెడికేటెడ్ కమిషన్ వేసింది. కానీ ఈ కమిషన్ బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై సర్వేను సమగ్రంగా నిర్వహించలేదు. దీనిపై సొంత పార్టీ నేతలు సైతం విమర్శలు గుప్పించారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా బీసీల సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులను సమగ్రంగా అధ్యయనం చేయించాలి. బీసీల్లోని ఏయే కులాలు విద్యాపరంగా, రాజకీయపరంగా వెనుకబడ్డాయో గుర్తించాలి. పూర్తి వివరాలతో సరైన నివేదిక రూపొందించాలి. ఆయా వర్గాలకు ఎంత మేర రిజర్వేషన్ ఇవ్వాలనేది స్పష్టం చేయాలి. ఇలా చేయడం వల్ల ఆయా కులాలు ఏ విధంగా లబ్ధి పొందుతాయో కోర్టు ముందుంచాలి. రాష్ట్రంలో బీసీజనాభా సగం కంటేఎక్కువగా ఉన్నప్పటికీ వారు అత్యంత అసాధారణ స్థితిలో వెనుకబడి ఉన్నారని, వారికి మేలు చేయాలంటే 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటి రిజర్వేషన్లను కల్పించాలని కోరాలి. అందుకు అనుకూలమైన డాటాను సమర్పించాలి.

పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి బీసీ రిజర్వేషన్లను పెంచుతామంటున్నది. తర్వాత మున్సిపల్ ఎన్నికలు వస్తాయి. అప్పుడు మున్సిపల్ చట్టాన్ని సవరించాలి. అంతేకాదు, కీలకమైన ఉద్యోగ నోటిఫికేషన్లలో రిజర్వేషన్లపై ఉండే దృష్టి ఎంతటిదో తెలియంది కాదు. కాబట్టి ఈ అంశంపై ఎవ్వరైనా కోర్టుకు వెళ్లే అవకాశం ఉన్నది. ఈ పరిస్థితుల్లో సుప్రీం సూచించిన విధంగా అధ్యయనం చేయకుండా, నివేదికలు సమర్పించకుండా రిజర్వేషన్లను గంపగుత్తగా 42 శాతానికి పెంచుతామంటే అది ఫలితాన్నివ్వదు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ఏండ్ల తరబడి బీసీలను మోసం చేస్తూనే ఉన్నాయి. అటు రాహుల్ గాంధీ, ఇటు ప్రధాని మోదీ బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలంటున్నారు. మరి ఎవరు అడ్డుకుంటున్నారో బీసీ సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. ఏదేమైనా ఈ రెండు జాతీయ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని స్పష్టంగా తెలుస్తున్నది. కాబట్టి, బీసీలు మరో పోరాటానికి నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది.

# అధికారులకు కోర్టు టెన్షన్..!?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** రిజర్వేషన్ల సీలింగ్‌ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నది. ఆర్డినెన్స్‌ను పూర్తి స్థాయిలో పరిశీలించిన గవర్నర్, లీగల్ ఒపీనియన్‌కు పంపించినట్లు సమాచారం. దీంతో ఆ ఆర్డినెన్స్‌కు గ్రీన్ సిగ్నల్ కోసం ఉన్నతాధికారులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఆ సీలింగ్ తొలగిస్తేనే, రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతున్న నేపథ్యంలో, ఉన్నతాధికారులు తర్జన భర్జన పడుతున్నారు. హైకోర్టు విధించిన గడువు దగ్గర పడుతుండడంతో ఆఫీసర్లు టెన్షన్ పడుతున్నారు. ఒక వైపు సీఎం, సీఎస్‌లు ఫాలో అప్ చేస్తున్నా, ఆలస్యమైతే కోర్టు నుంచి తమకు సమస్యలు ఉంటాయనే భయం అధికారుల్లో ఉన్నది. కంటెంప్ట్ ఆఫ్? కోర్టు కిందకు వస్తుందని సంబంధిత అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఆ ఆర్డినెన్స్‌లో ఎలాంటి చిక్కులు లేకుండా విత్ లీగల్ ఒపీనియన్లతో తయారు చేసి, గవర్నర్‌కు పంపించామని, అయినప్పటికీ ఆలస్యంపై సెక్రటేరియట్‌లోని ఉన్నతాధికారుల్లో టెన్షన్ మొదలైంది. కోర్టు విధించిన సమయం వరకే ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ క్లియర్ చేపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా ఫోకస్ పెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి కూడా ఏకంగా ఢిల్లీ నుంచి ఫాలో అప్ చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 30 రోజుల్లో పూర్తి చేయాలని జూన్ 24న హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. 90 రోజుల్లో (సెప్టెంబర్ నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని కోర్టు ఆదేశించింది. దీంతో ప్రభుత్వం హడావుడిగా ఆ ప్రాసెస్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నది. కనీసం జూలై చివరి వరకైనా ఆర్డినెన్స్ ఆమోదం పొందేలా ప్రయత్నాలు చేస్తున్నారు. క్యాప్ తొలగిస్తేనే రిజర్వేషన్లు సాధ్యం? పంచాయతీ రాజ్ యాక్ట్ 2018?29 ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని సీలింగ్ ఉన్నది. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఈ సీలింగ్ విధించామని గత ప్రభుత్వం స్పష్టం చేసింది. కానీ, పరిస్థితులను అనుగుణంగా రిజర్వేషన్లు మార్చుకోవచ్చున్న క్లాజ్ కూడా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

దీని ఆధారంగానే సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడా రెండు మూడు రాష్?ట్రాలు ఈ సీలింగ్‌ను తొలగించినట్లు చేసినట్లు ఓ అధికారి తెలిపారు. ఇప్పుడు తెలంగాణలోనూ పంచాయతీ రాజ్ చట్టంలోని రిజర్వేషన్ల సీలింగ్‌ను తొలగిస్తేనే, 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకే గవర్నర్‌కు ఆర్డినెన్స్ పంపారు. అది క్లియర్ కాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వనున్నది. ఆ జీవో కేవలం లోకల్ బాడీ రిజర్వేషన్లపై మాత్రమే ప్రస్తావిస్తుంది. విద్యా, ఉద్యోగాల్లో మాత్రం తప్పనిసరిగా రాష్?ట్రపతి వద్ద ఉన్న బిల్లు క్లియర్ కావాల్సిందేనని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. తర్వాత ఏంటి? తెలంగాణ అసెంబ్లీ తీర్మానం 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నది. అయితే, ఇది క్లియర్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువేనని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. రాజకీయ మైలేజ్ కోణంలో అప్రూవల్ ఇవ్వకపోవచ్చనే చర్చ జరుగుతున్నది.

## నాటు సారాయి అమ్మిన తయారుచేసిన

# చట్టరీత్యా చర్యలు తప్పవు



**-మంథని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి సాయికుమార్**

**మంథని,తెలంగాణ దిశ :** ముత్తారం మండల పరిధిలోని గ్రామాలలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మకాలు జరిపిన, రవాణా చేసిన మొదలగు చట్ట నిషేధ కార్యక్రమాలు జరిపినచో చట్టరీత్యా చర్యలు తప్పవని మంథని ప్రోహి బిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి సాయికుమార్ హెచ్చరించారు. మంథని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో విశ్వసనీయమైన సమాచారం మేరకు ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్, ఖమ్మం పల్లి, జిల్లెల్లపల్లి, మచ్చుపేట, తెనుగు పల్లి గ్రామాలలో అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించారు. గతంలో నాటు సారాయి అమ్ముతూ పట్టుబడిన నలుగురు వ్యక్తులను సిద్ధ రాజేశ్వరి, నల్లాల నందు, నక్క రమేష్, నలివేల ప్రసాద్ లను ముత్తారం తహసిల్దార్ ఎదుట ఒక సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండ్ ఓవర్ చేశారు. మంథని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి సాయికుమార్ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారాయి అమ్మకాలు చేపట్టిన రవాణా చేస్తున్న, చట్ట నిషేధ కార్యక్రమాలు జరిపిన తమకు 8712658820 అనే మొబైల్ నెంబర్ ద్వారా తెలియజేయాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సోదాలలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది రాజ్ కుమార్, మహేందర్, నిరంజన్, హేమలత, రవి పాల్గొన్నారు.

# బీసీ ఏలోకి ముదిరాజ్..

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్లను బీసీ డీ కేటగిరీ నుండి బీసీ ఏ కేటగిరీలోకి తక్షణమే మార్చాలని ముదిరాజ్ అధ్యయన వేదిక అధ్యక్షుడు, మాజీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ డిమాండ్ చేశారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలో సోమవారం జరిగిన ముదిరాజ్ జెండా పండుగ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ముదిరాజ్ల జనాభా 60 లక్షలకు పైగా ఉందని.. అయినప్పటికీ వారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక రిజర్వేషన్లు తప్పనిసరని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో కూడా బీసీఏ కేటగిరీలో ముదిరాజ్‌లను చుర్చుతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగానే బీసీఏలోకి ముదిరాజ్ లను చేర్చాలని డిమాండ్స్ కూడా పెరుగుతున్నాయి. ముదిరాజ్ నాయకులు ఈ అంశంపై ప్రజాప్రతినిధులను కలుసుకొని వినతి పత్రాలను కూడా సమర్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లోని ప్రతి చెరువులో 18 ఏళ్లు నిండిన ముదిరాజ్లకు మత్స్యకార సొసైటీ సభ్యత్వాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని పిట్టల రవీందర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల సభ్యత్వాల విషయంలో ఎటువంటి వివాదాలకు తావులేకుండా, జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు పెద్ద ఎత్తున పోటీ చేసి, రాజ్యాధికారాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది వారి సామాజిక, రాజకీయ ప్రాధాన్యతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బొజ్జ నారాయణ, సలేందర్ శివయ్య, బోండ్ల గంగాధర్, బర్మ రాజనర్సయ్య, అనిల్, కిష్టయ్య, దర్శనం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ డిమాండ్ నెరవేరితే ముదిరాజ్ సామాజిక వర్గం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో గణనీయమైన ప్రగతిని సాధించే అవకాశం ఉంది. ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక పరిణామంగా మారే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ సామాజిక వర్గం అత్యధిక జనాభా కలిగిన బీసీ కులాల్లో ఒకటి. రాష్ట్రవ్యాప్తంగా వీరు విస్తరించి ఉన్నప్పటికీ, కొన్ని జిల్లాల్లో వారి జనాభా సాంద్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో ముదిరాజ్‌ల జనాభా అత్యధికంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రాంతాల్లో మత్స్యకారులుగా, వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగించే ముదిరాజ్‌లు ఎక్కువగా కనిపిస్తారు. అలాగే.. ఉమ్మడి నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో కూడా వీరి ఉనికి గణనీయంగా ఉంటుంది.

# కృష్ణా-వికారాబాద్ మార్గం రైల్వే లైన్ సర్వే పూర్తి

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ ప్రజలకు తీపి కబురు. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ అందుబాటులోకి రానుంది. కృష్ణా-వికారాబాద్ కొత్త రైల్వే లైన్ తుది సర్వే పూర్తయింది. సుమారు 122 కిలోమీటర్ల ఈ మార్గం, రూ. 2,000 కోట్ల అంచనా వ్యయంతో ఈ లైన్ నిర్మించ నున్నారు. దీనికి సంబంధించిన ఆఖఖీ ఈ నెలాఖరుకు రైల్వేబోర్డుకు చేరనుంది. కృష్ణా-వికారాబాద్ మార్గం పూర్తయితే హైదరాబాద్-గోవా మధ్య దూరం 35-40 కి.మీ. తగ్గుతుంది. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం చర్యలు చేపట్టింది. ఇప్పటికే అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లు ఆధునీకరించి అందుబాటులోకి తీసుకొచ్చింది. మరికొన్ని స్టేషన్లు కొత్తరూపు సంతరించుకుంటు న్నాయి. అదే సమయంలో రైల్వే కనెక్టివిటీ పెంచేందుకు కొత్త మార్గాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. తాజాగా.. రాష్ట్రంలో మరో కొత్త రైల్వే లైన్ అందుబాటులో రానుంది. నారాయణపేట జిల్లా కృష్ణా రైల్వేస్టేషన్ నుంచి వికారాబాద్ వరకు ప్రతిపాదిత కొత్త రైలు మార్గానికి సంబంధించిన తుది సర్వే (ఫైనల్ లొకేషన్ సర్వే) విజయవంతంగా పూర్తయ్యింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక ను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా డీపీఆర్ రైల్వేబోర్డుకు చేరే అవకాశం ఉందని రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మార్గం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ మీదుగా వెళ్లనుండటం గమనార్హం. కృష్ణా-వికారాబాద్ నూతన రైల్వే లైన్ కోసం చాలాకాలంగా డిమాండ్ ఉంది. రైల్వే కనెక్టివిటీలో వెనుకబ డిన వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లోని పలు ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని ప్రజలు ఆశిస్తున్నారు. గత ఏడాది జనవరి 31న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ రైల్వే లైన్ విషయమై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ రైల్వే లైను నిర్మాణ వ్యయాన్ని 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించాలని ఆయన లేఖలో కోరారు. తుది సర్వేలో భాగంగా ఆర్థిక, సాంకేతిక, పర్యావరణ, భూసంబంధిత అంశాలపై సమగ్ర విశ్లేషణ జరిగింది. కృష్ణా- వికారాబాద్ లైనులో రేట్ ఆఫ్ రిటర్న్ ఐదారు శాతం వరకు వస్తుందని రైల్వే అధికారులు అంచనా వేసినట్లు సమాచారం. సాధారణంగా 10 శాతం ఖీఖీ ఉంటే రైల్వేశాఖ సులభంగా ఆమోదిస్తుంది. అయితే, ప్రాథమిక సర్వేలోని అలైన్‌మెంట్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొడంగల్ నియోజకవర్గ కేంద్రానికి కొంత దూరంగా ఉన్న ప్రాథమిక అలైన్‌మెంట్‌ను, స్టేషన్‌ను అక్కడి ప్రజలకు చేరువలో ఉండేలా మార్చారు. ప్రతిపాదిత రైల్వేలైన్‌ను కృష్ణా- మక్తల్ -నారాయణపేట-దామరగిద్ద-బాలంపేట-దౌల్తాబాద్-కొడంగల్- పరిగి-వికారాబాద్ వరకు నిర్మించనున్నారు. మె?త్తం 122 కిలోమీటర్లు కాగా.. అంచనా వ్యయం సుమారు రూ. 2 వేల కోట్లు. ఈ ప్రతిపాదిత రైలు మార్గం కార్యరూపం దాల్చి, నిర్మాణం పూర్తయితే అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి గోవాలోని మడ్‌గావ్ రైల్వేస్టేషన్‌కు జడ్చర్ల, గద్వాల, కర్నూలు, డోన్, గుంతకల్ మీదుగా ట్రైన్లు వెళ్తున్నాయి. కృష్ణా-వికారాబాద్ మార్గం అందుబాటులోకి వస్తే హుబ్బళ్లి, గోవాలోని మడ్‌గావ్‌కు 35-40 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉంది. దీని ద్వారా తక్కువ సమయంలోనే హైదరాబాద్ నుంచి గోవాకు చేరుకోవచ్చు. అంతేకా కుండా, తాండూరు సిమెంటు పరిశ్రమల నుంచి సిమెంటు రవాణా సులభం అవుతుంది. ప్రస్తుతం గుంతకల్ మార్గంలో ట్రాక్ రద్దీగా ఉండటంతో అదనపు రైళ్లను ప్రవేశపెట్టడం కష్టంగా మారింది. ఈ ప్రతిపాదిత మార్గంతో ఆ సమస్య ఉండదు. ఇది ప్రాంతీయ అభివృద్ధి కి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు రైల్వే బోర్డు ఆమోదం పొంది, త్వరితగతిన కార్యరూ పం దాల్చాలని స్థానికులు, వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి


# విద్యతో పాటు క్రీడాలోనూ రాణించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లాలోని చిట్యాల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం చదివించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్టోర్ రూము, వంటగదిని పరిశీలించి వంట గది నిర్వహణ ను స్వయంగా ఫోటో తీసుకున్నారు. పాఠశాల నిర్వహణను పరిశీలించిన కలెక్టర్ భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌భోజనం బావుంది... స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది.. ఇలానే మంచిగా నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. భోజన సమయంలో విద్యార్థులతో రాహుల్ శర్మ స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మురుగునీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ప్రిన్సిపల్ సుమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాలం కాటేసింది.. బ్రతుకు తెరువు చూపించండి..



## ఆదివాసీ మహిళ వేడుకోలు !


**మణుగూరు,తెలంగాణ దిశ :** కాలం కాటేసింది బ్రతుకుతెరువు చూపించండి అంటూ రేగులగండి చెందిన ఆదివాసి మహిళ కుంజా దేవి నాడు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం బి శ్రీనివాస చారి కి వినపత్రం అందజేసింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త కుంజా జగన్(40)పివి కాలనీ కూనవరం సింగరేణి లో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసేవాడని పారిశుద్ధ్య పనులు ముగించుకొని ఇంటికి వచ్చి పోడు వ్యవసాయ నిమిత్తం చేలోకి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆకస్మికంగా మబ్బులు కమ్ముకొని ఉరుములతో కూడిన వర్షం ప్రారంభమై అదే సమయంలో తన భర్తపై పిడుగు పడి అక్కడికక్కడే చనిపోయాడని ఆమె విలపించింది. భర్త చనిపోవడంతో తమ నలుగురు పిల్లలు తను అనాధలైపోయామని సింగరేణి అధికారుల వద్ద కన్నీరు పెట్టుకుంది. మానవతా దృక్పథంతో సింగరేణి యాజమాన్యం స్పందించి ఇంతకాలం తమ కుటుంబానికి అన్నం పెట్టిన భర్త చేసిన పారిశుద్ధ్య కాంటాక్ట్ కార్మికుని పని తమకు ఇప్పించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలి అని ఆమె కోరింది. అదే విధంగా హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఖాతా దారుడైన తన భర్తకు ప్రమాద బీమా పథకం వర్తించే విధంగా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని ఆమె ఆ వినతి పత్రంలో అధికారులను కోరినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుడు రేగుల గండి గ్రామస్తుడు కారం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్వచ్ఛ సర్వేక్షన్



**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ :** జిల్లాలోని భూపాల పల్లి, కాటారం,మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ప్రారంభం అయింది. ఎంపిడీవోలు, ఎస్బిఎం కో ఆర్డినేటర్లు భాస్కర్, వెంకటేష్. భూపాలపల్లి, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్ మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో అకాడమీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్య పరిస్థితిని మెరుగుపర్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ఎస్బిఎం కో ఆర్డినేటర్లు తెలిపారు. సర్వే నిర్వహణలో చెత్త నిర్వహణ తీరు, తరలింపు, ప్రభుత్వ సంస్థల సహకారం తదితర అంశాలపై నేరుగా ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. వ్యర్థాలు. నిర్వహణ, సర్వేలో తడి, పొడి చెత్త వేరు చేయడం, ఇరుగుపొరుగు పరిశుభ్రత, ఇంటి పరిసరాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు, ఇంటిదగ్గర శౌచాలయాలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం తదితర అంశాలను పరిశీలించారు.

# కేడీసీసీ బ్యాంక్ డిఈ శ్రీనివాస్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ప్రతినిధి: కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ కు నూతనంగా బదిలీ, పదోన్నతిపై వచ్చిన డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్(డిఈ) సందెబోయిన శ్రీనివాస్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మంథని కి విచ్చేసిన డిఈ శ్రీనివాస్ కు కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపినారు. సహకార బ్యాంకు ద్వారా సంఘ సభ్యులకు, రైతులకు త్వరితగతిన రుణాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ఉదయశ్రీ, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలి

**విద్యార్థులకు బ్యాగ్స్,పుస్తకాలు,ఆట వస్తువులు పంపిణీ**

**ఆధార్ స్వచ్ఛంద సంస్థ అభినందనీయం**

**కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు**

**భద్రాద్రికొత్తగూడెం,తెలంగాణ దిశ :**

విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు ఉజ్వల భవిష్యత్తు అందించాలని కరకగూడెం ఎస్సై పివిఎన్ రావు అన్నారు. 'ఆధార్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు తోలెం రమేష్ ఆధ్వర్యంలో కరకగూడెం మండలంలోని గొల్లగూడెం,కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాగ్స్,నోటు పుస్తకాలు,ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి వివిఎన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవిజ్ఞాన ఉపాధ్యాయులు అభ్యసించడం వలన విద్యార్థులు ప్రతి రంగంలో ముందుంటున్నారు. విద్యార్థులు మంచి మార్గంలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని పేర్కొన్నారు. విద్యార్థుల కోసం




ఆధార్ స్వచ్ఛంద సంస్థ చేసిన సేవ అభినందనీయమని ప్రసంసించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ఎస్సై సంస్థ నిర్వహకులు రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటర్లు విజయ్, సురేష్,ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరావు, రాధ,శ్రీను,సంస్థ సభ్యులు బట్ట బిక్షపతి,గుడ్ల రంజిత్,ఇర్ప కుశేలుదు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందార పువ్వుల టీని రోజూ తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



మందార పువ్వులను చాలా మంది దేవుడి పూజ కోసం వినియోగిస్తారు. లేదా ఆ పువ్వులతో ఇంట్లో అలంరరణలు చేస్తారు. అయితే ఆయుర్వేద పరంగా మందార పువ్వులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ పువ్వుల్లో ఉండే పోషకాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయని అంటున్నారు. మందార పువ్వుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రోగాలను తగ్గిస్తాయి. మందార పువ్వుల టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీంతో టీ తయారు చేసుకుని తాగితే అనేక లాభాలు ఉంటాయి. ఈ పువ్వుల టీలో ఆంథో సయనిన్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..:** మందార పువ్వుల టీని రోజూ సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పువ్వులతో తయారు చేసిన టీ ని సేవిస్తుంటే శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడు తుంది. శరీరంలోని వాపులు తగ్గుతాయి. తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పువ్వుల్లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**లివర్ పనితీరుకు..:** మందార పువ్వులు లివర్ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. లివర్‌లోని టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఆ వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది.

అధిక బరువును తగ్గించేందుకు కూడా ఈ టీ ఎంతో మేలు చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు మందార పువ్వుల టీని రోజూ తాగుతుండాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది. ఫలితంగా బరువు తగ్గుతారు. ఈ టీలో డైయురెటిక్ గుణాలుఉంటాయి. అందువల్ల శరీరంలోఅధికంగా ఉండేనీరు బయటకు పోతుంది. దీంతోబరువు తగ్గుతారు. అలాగే షుగర్ లెవల్స్ సైతం నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు ఈ టీని రోజూ తాగుతుంటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**రోగ నిరోధక శక్తికి..:** మందార పువ్వుల టీలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు అయిన దగ్గు, జలుబు,

ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. మందార పువ్వుల్లో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇంకా విటమిన్ సి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మ కాంతి పెరిగి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పువ్వుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చర్మంపై ఉండే వాపులను తగ్గిస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

ప్రతిరోజూ 7వేల అడుగులు నడిస్తే

# ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

## అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి..!



నడక ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయం అందరికీ తెలుసు. నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడడం, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. తాజాగా ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, డయాబెటిస్, డిప్రెషన్, డిమెన్షియా తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 1,60,000 మందికిపైగా చేసిన 57 పరిశోధనలను విశ్లేషించిన అనంతరం ఈ అధ్యయనం ఫలితాలను ప్రచురించారు.

**ఆరోగ్య ప్రయాజనాలు ఇవే..:** ఈ అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం 7వేల అడుగులు నడిస్తే గుండెజబ్బులు తగ్గే అవకాశం 25 శాతం ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం 6శాతం, టైప్-2 డయాబెటిస్ 14శాతం తగ్గుతుందని పేర్కొంది. డిమెన్షియా ప్రమాదం 38 శాతం, డిప్రెషన్ 22శాతం, కాలుజారిపడే ఘటనలు 28శాతం తగ్గుతుందని.. అంతేకాకుండా మరణం సంభవించే అవకాశాన్ని దాదాపు 50శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం తెలిపింది.

అయితే, ప్రస్తుతం రోజుకు 10వేల అడుగులు సాధారణంగా లక్ష్యమని.. అయితే, తక్కువ శారీకశ్రమ చేసే వారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. అయితే, 7వేల అడుగులు మాత్రం ప్రతి ఒక్కరికీ నడవగలరని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**పరిశోధకులు ఏమన్నారంటే..?:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం %జష్ఞుతీశ్రీవం ౖావతీఎఱఅం జవత్‌వతీ%కి చెందిన ప్రొఫెసర్ డింగ్ డింగ్ మాట్లాడుతూ 10వేల అడుగులు నడవడం చురుగ్గా ఉన్న వ్యక్తులకు సరిపోతుందని.. కానీ, రోజుకు 7వేల అడుగులు నడవడం కూడా ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. ఇది సాధారణ వ్యక్తులకు కూడా సాధ్యమన లక్ష్యమని చెప్పారు. కేవలం 2వేల అడుగులు నడిచే వారి కంటే 4వేల అడుగులు నడిచే వారిలో మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు కనిపించాయన్నారు.

కొన్ని సందర్భాల్లో.. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న వారిలో 7వేల అడుగులకు మించి నడవడం వల్ల మేలు కలుగుతుందన్నారు. అయితే ఎక్కువ శాతం సమస్యలున్న వారిలో 7వేల అడుగులు నవడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు.

**పరిమితులపై పరిశోధకులు స్పందన..:** ఈ అధ్యయనంలో కొన్ని పరిమితులను సైతం పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, డిమెన్షియా వంటి అంశాల్లో వయసు ఆధారంగా విశ్లేషణలు తక్కువగా ఉండడం వల్ల కొంత ప్రభావం చూపిందని తెలిపారు. ఇప్పటికీ, రోజువారీ అడుగులను లెక్కించడం అనేది శారీరక వ్యాయామాన్ని కొలిచే సులభమైన మార్గమని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో ప్రజారోగ్య మార్గదర్శకాలను రూపొందించడంలో కీలకంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. నడకను ప్రోత్సహించేలా సాధ్యమైన, సమర్థవంతమైన పరిష్కారంగా ఈ అధ్యయనం నిలుస్తుందని పేర్కొంటున్నారు.



# ఈ సీజన్‌లో బొప్పాయి ఆకుల రసాన్ని రోజూ తాగాల్సిందే

వర్షాకాలంలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులతోపాటు దోమల ద్వారా, కలుషిత ఆహారం, నీరు ద్వారా జ్వరాలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతుంటారు. సాధారణంగా రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ వ్యాధులు మనల్ని ఏమీ చేయలేవు. కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులకు చెందిన లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అలాగే ఈ రోగాల బారి నుంచి బయట పడేందుకు సమయం కూడా ఎక్కువగా పడుతుంది. కనుక ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి. అలాంటి ఆహారాల్లో బొప్పాయి ఆకులు కూడా ఒకటి. బొప్పాయి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో బొప్పాయి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని 5 నుంచి 10 ఎంఎల్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనం చేసిన తరువాత తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగేందుకు..: విష జ్వరాల బారిన పడిన వారిలో సాధారణంగా ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతుంది. డెంగీ వంటి వ్యాధులు వస్తే ప్లేట్‌లెట్లు ఇంకా ఎక్కువగా వేగంగా నశిస్తాయి. కనుక ప్లేట్‌లెట్లను పెంచేందుకు వైద్యులు మందులను ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాల్సి ఉంటుంది. దీంతో ప్లేటె లెట్లు త్వరగా పెరుగుతాయి. జ్వరంలేదా వ్యాధి నుంచిత్వరగా కోలుకుంటారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ప్లేట్‌లెట్లు పెరగడంతోపాటు డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చని తేలింది. కనుక బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాలి. ఈ రసాన్ని తాగితే జీర్ణ శక్తి సైతం పెరుగుతుంది. ఈ ఆకుల్లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే ఇతర జీర్ణ సమస్యలు అయిన కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: బొప్పాయి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కూడా యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగానే పనిచేస్తుంది. ఈఆకుల్లో ఉండే విటమిన్ ఇ, బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో ఉండే సమ్మేళనాలు క్లోమ గ్రంథిలోని కణాలను ఉత్తేజం చేస్తాయి. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను కూడా సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి బొప్పాయి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

లివర్ సమస్యలు ఉంటే..: బొప్పాయి ఆకుల రసంలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ కణాలు సురక్షితంగా ఉంటాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లోని కొవ్వును కరిగించుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. దీంతో ప్రోస్టేట్, బ్రెస్ట్, పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకుల రసాన్ని తాగితే చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. చర్మ కాంతి పెరుగుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల రసం మంచిదే అయినప్పటికీ కొందరికి ఈ రసంపడదు. వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో దీన్ని వాడుకోవాల్సి ఉంటుంది.

# పోషకాహారమే తీసుకుంటున్నారా..!



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి. అందుకే శృతిమించిన స్థాయిలో కేలరీలు లేదా ఒకే తరహా పోషకాన్ని అతిగా తీసుకోకుండా, వైవిధ్యభరితమైన ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం భారినపడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

కేలరీలు మించకుండా చూడాలిశరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజాపండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.


జంక్‌ఫుడ్ వద్దే వద్దు: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.

సముపాళ్లల్లో అందుతున్నాయా?: ప్రతిఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సముపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో%ఱ%లేదా రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడే కాకుండా దీన్ని రోజూ ఆహారంలో చేసుకోవటం కూడా మంచిదే. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

మొలకెత్తే గింజలతోనూ మేలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

వాల్‌నట్స్ మంచివే: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.



శక్తినందించే సీజనల్ ఫ్రూట్స్: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతోమేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతిఒక్కరూ ఉదయమో,సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. వీటితోపాటు విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి,నారింజ వంటి పండ్లతో మంచి ఆరోగ్యం మెరుగుదల అవుతుంది.

# అప్పుల ఊబిలో బీహార్







## రూ.70 వేల కోట్ల ఆర్థిక అవకతవకలు
## నితీశ్ పాలనపై కాగ్ నివేదిక

**పాట్నా :** బీహార్‌లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలు జరిగాయని కాగ్ ఎత్తిచూపింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బీహార్ ఫైనాన్సెస్‌పై రాష్ట్ర శాసనసభకు కాగ్ సమర్పించిన నివేదిక ప్రకారం గత సంవత్సరం మార్చి 31 నాటికి రూ.70,877.61 కోట్ల విలువ కలిగిన 49,649 యుటిలైజేషన్ సర్టిఫికెట్లు అపరిష్కృతంగా ఉన్నాయి. ప్రభుత్వ శాఖ పూర్తి చేసిన పనిని యుటిలైజేషన్ సర్టిఫికెట్ తెలియజేస్తుంది. అలా పూర్తి చేసిన పనులు ఉపయోగానికి అనువుగా ఉంటాయి. గత సంవత్సరం మార్చి 31 నాటికి రూ.184. 52 కోట్ల తాత్కాలిక అడ్వాన్సులు, రూ.25.46 కోట్ల అడ్వాన్సులను సర్దుబాటు చేయలేదని కూడా కాగ్ తెలిపింది. వివిధ శాఖల కింద సర్దుబాటు చేయని మొత్తాలను సర్దుబాటు చేసి, వాటిని సంబంధిత ట్రెజరీలో జమ చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

పంచాయతీ రాజ్, విద్య, పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖలు ట్రెజరీలో నిధులను జమ చేయడంలో విఫలమయ్యాయని కాగ్ వేలెత్తి చూపింది. డిపాజిట్లపై తీసుకున్న రుణానికి సంబంధించి చెల్లించాల్సిన రూ.144.29 కోట్ల వడ్డీని కూడా ప్రభుత్వం చెల్లించలేదని చెప్పింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 2023-24లో రాష్ట్ర అప్పులు 12.34 శాతం పెరిగాయని తెలిపింది. ప్రభుత్వం ఆదా చేసిన రూ.65,512.05 కోట్లలో కేవలం రూ.23,875. 55 కోట్లు (36.4 శాతం) మాత్రమే సరండర్ చేసిందని పేర్కొంది. రాష్ట్రం చెల్లించాల్సిన మొత్తం అప్పులలో 59.26 శాతం అంతర్గత రుణాలేనని తెలియజేసింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 2023-24లో అంతర్గత రుణం కింద నికర అప్పులు 13.51 శాతం (రూ.28,107.06 కోట్లు) పెరిగాయి. 2024 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి రూ.3,32,740.90 కోట్ల రుణం తీసుకున్నదని కాగ్ తెలిపింది. స్థూల ద్రవ్య లోటు రూ.10,092.05 కోట్లు పెరిగింది. మొత్తంమీద బీహార్ ద్రవ్య లోటు రూ.35,659.83 కోట్లకు చేరింది. ఇందులో ఎక్కువ భాగం మార్కెట్ రుణాలు, కేంద్రం నుంచి తీసుకున్న అప్పులే. గత ఐదు సంవత్సరాల కాలంలో తీసుకున్న రుణాలలో 68 శాతం పాత అప్పులు తీర్చడానికే వెచ్చించారు.

# 2026 నాటికి స్టీల్ ప్లాంట్ పూర్తి




**కడప,తెలంగాణ దిశ :**వైఎస్సార్ కడప జిల్లా వాసులకు గుడ్ న్యూస్.. ఎన్నాళ్లు గానో ఎదురుచూస్తున్న తరుణం సమీపిస్తోంది. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు విషయం చాలా రోజుల నుంచి నడుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా సున్నపురాళ్లపల్లెలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుపై జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ.. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చర్యలు తీసుకోవాలని విద్యుత్, పరిశ్రమలు, జలవనరులు, రెవెన్యూ, ఆర్థిక శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. రూ.4,500 కోట్లతో సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. రూ.11,850 కోట్లతో స్టీల్ ప్లాంట్ రెండో దశ నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ఏపీ ప్రభుత్వం 1100 ఎకరాల భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఎకరా రూ. 5లక్షల చొప్పున ఈ భూమిని కేటాయించింది. 2026 జనవరి నాటికి కడప స్టీల్‌ప్లాంట్ తొలి దశ పనులు ప్రారంభించాల్సి ఉంది. అలాగే 2026 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని నిర్దేశించారు. ఇక 2029 ఏప్రిల్ సమయానికి స్టీల్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో సకాలంలో పనులు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న జేఎస్‌డబ్ల్యూ సంస్థకు ప్రోత్సాహకాలు ఇవ్వటంతో పాటుగా విద్యుత్, నీరు, ఇతరత్రా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మరోవైపు సున్నపురాళ్లపల్లె వద్ద స్టీల్ ప్లాంట్ రెండో దశ పనులను 2031 జనవరి నాటికి మొదలుపెట్టనున్నారు. 2034 ఏప్రిల్ వచ్చేసరికి స్టీల్‌ప్లాంట్‌లో రెండో దశలోనూ ఉత్పత్తి ప్రారంభించాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని 13వ షెడ్యూల్ ప్రకారం కడప స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఈ క్రమంలోనే మూడు మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో రెండు దశలలో కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మొదటి దశలో ఒక మిలియన్ టన్నులు ఉత్పత్తి చేయాలని.. రెండో దశ కల్లా ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 2 మిలియన్ టన్నులకు పెంచుకోవాలని నిర్ణయించారు. ఇందుకోసం జేఎస్‌డబ్ల్యూ సంస్థకు 1100 ఎకరాల భూమిని 33 సంవత్సరాలు లీజుకు ఇచ్చారు. ఇక కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే పలుసార్లు శంకుస్థాపనలు చేశారు. 2023లో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ లిమిటెడ్ భూమి పూజ చేసింది. తాజాగా జేఎస్‌డబ్ల్యూ ప్రతిపాదనలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలపటంతో పనులు వేగం పుంజుకోనున్నాయి. ఈ స్టీల్ ప్లాంట్ మొదటి దశ నిర్మాణం ద్వారా ప్రత్యక్షంగా 3,200 మందికి, పరోక్షంగా 25,000 మందికి ఉపాధి అవకాశాలు.లభిస్తాయని అధికారులు చెప్తున్నారు.

# రేషన్‌లో రాగులు



## ఆగస్టులో బియ్యం బదులుగా కేజీ పంపిణీ

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :**చౌక ధరల దుకాణాల ద్వారా ఆగస్టులో రాగులు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చౌక ధరల దుకాణాల కార్డు ఒక్కంటికీ కిలో రాగుల పంపిణీకి ఏర్పాట్లు చేసింది. కిలో రాగులు తీసుకున్న వారికి కిలో బియ్యం తగ్గించనుంది. గత వైసిపి ప్రభుత్వం 2,023 నుంచి ఏడాది పాటు రాగి పిండిని అందించింది. గతేడాది ఫిబ్రవరి నుంచి ఆపేసింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చౌక ధరల దుకాణాల ద్వారా కేవలం బియ్యం, పంచదార మాత్రమే అందిస్తోంది. గతేడాది డిసెంబరు, ఈ ఏడాది జనవరిలో మాత్రం కందిపప్పు ఇచ్చింది. ఇప్పుడు బియ్యం, పంచదారతోపాటు రాగులు అందించాలని నిర్ణయించింది. వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన రాగి పిండి నాణ్యతగా లేకపోవడంతో దీనిని తీసుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. దీంతో, డిపోల్లో నిల్వ చేసిన రాగి పిండి పాడైపోయింది. ఈ దృష్ట్యా తమకు రాగులు కావాలని డీలర్‌కు చెప్తే డిపోలకు రాష్ట్ర వ్యాప్తంగా 29,796 చౌక ధరల దుకాణాల పరిధిలో 1,45,97,486 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 4,29,79,897 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. కార్డుదారులకు రాగులు అందించేందుకు ప్రభుత్వం 23,353 టన్నుల రాగులను కేటాయించాలని నిర్ణయించింది.

# చెత్త తీసుకెళ్లి... బహుమతులు తీసుకోండి

**గుంటూరు,తెలంగాణ దిశ :** చెత్తే కదా అని వేస్టు కింద లెక్కగట్టకండి. చెత్త కాదు అది సంపద అంటోంది ఏపీ ప్రభుత్వం. అందుకే చెత్త సేకరణ చేస్తోంది. చెత్తతో సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతోంది. ఇదే క్రమంలోనే గుంటూరు జిల్లా పొన్నూరును చెత్త రహిత పట్టణంగా మార్చేందుకు అధికారులు నడుం బిగించారు. పొన్నూరు మున్సిపాలిటీ ఐటీసీ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. ఇక ఒప్పందంలో భాగంగా పొన్నూరు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెత్త సేకరణపై ఐటీసీ ప్రతినిధులు అవగాహన కల్పిస్తారు. అలాగే ఓ సంచి అందిస్తారు. స్కూలుకు వచ్చేటప్పుడు ఈ సంచీలో ఇంటి నుంచి పొడి చెత్తను తీసుకురావాల్సి ఉంటుంది. ఆ చెత్తను తూచి వారికి బహుమతులు అందిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే పట్టుదలతో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర అనే కార్యక్రమాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. అలాగే చెత్త వేస్తే నిత్యావసరాలు ఉచితంగా పంపిణీ చేసే స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని గుంటూరు గ్రామీణ మండలంలో ఇటీవల పైలెట్ ప్రాజెక్టు కింద ప్రారంభించారు.

వీటితో పాటుగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను కూడా నెలకొల్పుతున్నారు. తాజాగా గుంటూరు జిల్లా పొన్నూరును చెత్తరహిత పట్టణంగా మార్చే ప్రయత్నాలు మొదలయ్యాయి. పొన్నూరులో తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తూ ఉంటారు. అయితే ఇక్కడి నుంచి వ్యర్థాల తొలగింపు లేకపోవటంతో డంపింగ్ యార్డులో చెత్త గుట్టలు గుట్టలుగా పెరిగిపోయింది. ఈ స్థాయిలో చెత్తను బయటకు తరలించాలంటే పొన్నూరు మున్సిపాలిటీకి ఆర్థికంగా ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలోనే పొన్నూరు మున్సిపాలిటీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చెత్తను తరలించేందుకు ఐటీసీ సంస్థతో పొన్నూరు మున్సిపాలిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రభుత్వ సూచనలతో పొన్నూరు మున్సిపాలిటీ, కొత్త విధానాన్ని పొన్నూరు మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయనున్నారు.

# లోన్ యాప్‌ల ఆగడాలు – పరిష్కారం!




నేటి ఆధునిక కాలంలో డిజిటల్ అక్షరాస్యత పెరగడం ఆహ్వానించదగిన పరిణామమే. దేశంలోని 145 కోట్ల మంది జనాభాలో దాదాపు 115 కోట్ల మంది మొబైల్ యూనిట్లను ఉపయోగిస్తున్నారు. ఒక విధంగా చూస్తే, మొబైల్ వినియోగం తప్పనిసరిగా మారింది. వయస్సు, వృత్తితో సంబంధం లేకుండా, ఇది దైనందిన జీవితంలో అంతార్భాగమైంది. దీనినొక ఆవకాశంగా తీసుకొని, అనేక వాణిజ్య, వ్యాపార సంస్థలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, వంచించడానికి ప్రయత్నిస్తున్నాయి. క్రమేపీ ఈ మొబైల్ సేవల బాధితులు పెరిగిపోతున్నారు.

ఈ సందర్భంలో మొబైల్ సేవలను ఉపయోగించి రుణాలు మంజూరు చేసే సంస్థలు వందలు, వేలుగా పుట్టుకొచ్చాయి. కోరిన తక్షణమే రుణాన్ని మంజూరు చేసే సదుపాయాన్ని ఈ సంస్థలు అందిస్తున్నాయి. దీని మాటున అర్హతా ప్రమాణాలు పాటించకుండా, రుణాలు మంజూరు చేయడం, విపరీతమైన వడ్డీని విధించడం, రుణ వసూళ్లకు నేరపూరితమైన పద్ధతులను పాటించడం, భౌతికంగాను, మానసికంగాను వేధించడం, చివరకు రుణగ్రస్థులు ఆత్మహత్య చేసుకొనే వరకు పీడించడం వంటివి వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయాలపై అవగాహన కల్పించడం కోసం 'అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం' (ఐద్వా) ఇటీవల (జులై 2025) బాధితులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. బాధితుల గాథలను వింటే ఇదొక సామాజిక సమస్యగా మారిందని తెలుస్తుంది. మొబైల్ యాప్‌ల ద్వారా రుణం అందించే ఈ సంస్థలు ముఖ్యంగా 'యవత'పై దృష్టి సారించి, వారిని ప్రలోభ పెడుతూ రుణం, వడ్డీ వసూళ్లకుగాను వారి తల్లిదండ్రులను, కుటుంబీకులను, స్నేహితులను, ఇతరులను అనేక వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు మొరపెట్టుకున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇంటి తలుపులు తట్టడం, అసభ్య పదజాలంతో దూషించడం, సామాజికంగా వారి స్థాయిని హీన పరచే విధంగా ప్రవర్తించడం వెలుగులోకి వచ్చాయి. ఆయా సందర్భాలలో పోలీసుల జోక్యం నామమాత్రంగా ఉంటున్నది.

భారతదేశంలో ఏదైనా సంస్థ డిపాజిట్లు సేకరించడం, రుణాలను మంజూరు చేయడం వంటి ఆర్థిక కార్యకలాపాలను నిర్వర్తించాలంటే రిజర్వు బ్యాంకు అనుమతి తప్పనిసరి. ఆవిధంగా అనుమతి పొంది డిజిటల్ రూపంలో యాప్‌ల ద్వారా రుణాలను మంజూరు చేసే అనుమతి జులై 2025 నాటికి సుమారుగా 1600 సంస్థలకు ఉన్నది. రిజర్వుబ్యాంకు వీటిని డిజిటల్ లెండింగ్ యాప్స్ (డి.ఎల్.ఎలు)గా పిలుస్తుంది. రిజర్వుబాంకు అనుమతి లేకుండా ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్న సంస్థలు అనేకం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉదాహరణకు %-% అభిషేక్ అగర్వాల్ అనే చార్టర్డ్ అకౌంటెంట్ దాందాపు 40 డొల్ల కంపెనీల ద్వారా 750 కోట్ల రూపాయల రుణ వ్యాపారం చేశాడని, ఆపైన అతను అరెస్టయ్యాడని తెలుస్తున్నది. ఈ విధంగా నకిలీ రుణ యాప్‌లను నిర్వహిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకొనే విషయంగా రిజర్వు బాంకు ఎప్పటికప్పుడు వాటిని నిషేధిస్తూ, వాటి వివరాలను ప్రజలకు తెలియజేస్తున్నది. రిజర్వు బాంకు సమాచారం ప్రకారం 2022-2024 మధ్య కాలంలో దాదాపు 600 వరకు ఇటువంటి నకిలీ సంస్థలు యాప్‌ల ద్వారా కార్యకలాపాలను నిర్వర్తించినట్లు గుర్తించింది. వాటిపై చట్టపరమైన చర్య తీసుకొంటున్నది. అయితే అనేక రూపాలలో ఈ యాప్‌లు, సంస్థలు పుట్టుకొస్తున్నాయి. దీనిని ఆర్థిక, సైబర్ నేరంగా పరిగణించాలి. తమకు అందుతున్న ఫిర్యాదు ఆధారంగా మోసపూరిత, నకిలీ యాప్‌లను తమ యాప్ స్టోర్‌ల నుండి తొలగిస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ, నకిలీ రుణదాతలు ఏదో ఒక రూపంలో మరలా ప్రత్యక్షమవుతూనే ఉన్నారు. అంతకంతకు పెరిగిపోతున్న ఈ రుణ యాప్‌ల ఆగడాలను అరికట్టేందుకుగాను రిజర్వు బ్యాంకు 2025 మే 8న కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుంటున్న వారందరూ వీటిని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. వీటిని దృష్టిలో వుంచుకొని, తగిన జాగ్రత్తలు తీసుకొనేలా ఏయే అంశాలను గమనించాలో తెలుసుకొందాం. ముందుగా రుణం పొందాలనుకుంటున్న కంపెనీ యాప్‌ను ఎవరు నిర్వహిస్తున్నారో గమనించాలి. అలాగే ఆ యాప్ ఏ స్టోర్‌లో వుందో చూడాలి. ఈ యాప్ గురించి తెలుసుకోవడానికి, వారిపై ఏవైనా ఫిర్యాదులు ఉన్నాయా అన్న విషయం తెలుసుకోవడానికి, ఆ యాప్‌కు ఆతిథ్యం (హోస్ట్) చేస్తున్న కంపెనీకి ఈ మెయిల్ పెట్టవచ్చు. అయితే రుణం తీసుకొనే తొందరలో చాలా మంది ఈ పని చేయరు. ఆ తరువాత వడ్డీకి సంబంధించి పూర్తి అవగాహన ఉండాలి. ఈ కంపెనీలు అధిక వడ్డీని వసూలు చేయడమనేది పరిపాటి. వడ్డీ సాలీనా 9.99 శాతం నుండి 45 శాతం వరకు ఉంటున్నది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం 'స్టాష్ ఫిన్' అనే కంపెనీ వడ్డీ సంవత్సరానికి 45 శాతం. అంటే దాదాపు నెలకు నాలుగు రూపాయలు. అదేవిధంగా 'పెసెన్స్' అనే కంపెనీ 40 శాతం వసూలు చేస్తున్నది. వీటిలో నెలవారీ వడ్డీ వసూలు చేసేవి, మూడు నెలలకొకసారి చేసేవి ఉన్నాయి. అయితే నెలవారీ వసూలు చేసేవే ఎక్కువ. వడ్డీ ఎంత శాతం వసూలు చేయాలనే దానిపై రిజర్వుబాంకు నిబంధన గాని, గరిష్ఠ పరిమితి గాని ఏమీ లేదు. ఇంకొక మతలబు ఏమంటే రుణం తీసుకొనే వ్యక్తికి వడ్డీ విషయాన్ని చాలా కంపెనీలు ముందుగా తెలియజేయటం లేదు. అదే విధంగా రుణ షరతుల గురించి కూడా చాలా గోప్యత ఉంటు న్నది. ఈ విషయంలో రుణం తీసుకొనే వ్యక్తి అప్రమత్తంగా ఉండాలి. మూడవది, మంజూరు చేయబడిన మొత్తాన్ని రిజర్వు బ్యాంకు నిబంధనల ప్రకారం రుణం తీసుకొన్న వ్యక్తి బ్యాంకు ఖాతాలో జమ చేయాలి. కాని చాలా కంపెనీలు డిజిటల్ పేమెంట్ ఖాతాలు నిర్వహించే కంపెనీల 'వాలెట్'లు, మూడవ వ్యక్తి (థర్డ్ పార్టీ) ఖాతాలలో జమ చేస్తున్నాయి. చాలా సందర్భాలలో ఆ థర్డ్ పార్టీ రుణం ఇచ్చే కంపెనీకి అనుబంధ సంస్థ అయి ఉంటుంది. కాబట్టి దీనిని గమనించాలి.

నాల్గవది, ప్రాసెసింగ్ చార్జీలు. ఇవి ఎంత, ఏమిటి అనే విషయంగా స్పష్టత ఏమీ ఉండదు. చాలా సందర్భాలలో ఇవి రుణం మొత్తంలో 5 శాతం నుండి 10 శాతం వరకు ఉంటున్నాయి. వీటిని అప్పు తీసుకున్న వారికి ముందుగా తెలియజేయడం లేదు. వీటిపైన కూడా రిజర్వుబాంకు నియంత్రణ ఏమీ లేదు. ఎక్కువ కంపెనీలు రుణం మంజూరు చేసేటప్పుడే, ఈ చార్జీలను మినహాయించుకొని, మిగిలిన మొత్తాన్ని అతనికి బదిలీ చేస్తున్నాయి.

ఐదవది అతి ముఖ్యమైనది రుణగ్రహీతకు జీవిత బీమా చేయడం. ప్రతి కంపెనీ దీనిని తప్పనిసరి చేస్తున్నాయి. పైకి ఇది రుణగ్రహీత అనుకోని సందర్భంలో మరణిస్తే కంపెనీకి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు అనిపిస్తుంది. దీని ప్రీమియమ్‌లన్నీ కూడా రుణ గ్రహీతే చెల్లించాలి. ఇవి వడ్డీతో కలిపి వసూలు చేయబడతాయి. ఇటీవల జరిపిన కొన్ని అధ్యయనాలు, పోలీసు కేసుల ద్వారా వెలుగులోకి వచ్చిన అంశం ఏమంటే రుణ గ్రహీతలు అప్పు చెల్లించలేని సందర్భాలలో వారిని చనిపోయేందుకు ప్రేరేపిస్తున్నారు. ఇది ఇంకా నిగ్గు తేలవలసి ఉంది. ఏదైనా ప్రత్యేక దర్యాప్తును ఆదేశిస్తే తప్ప, ఇటువంటి విషయాలు వెలుగులోకి రావు.

ఆరవది రుణ గ్రహీతను, వారి కుటుంబ సభ్యులను మానసికంగా, సామాజికంగా వేధించడం. దీనికి సంబంధించి అనేక సందర్భాలలో కేసులు నమోదవుతున్నాయి. వసూలుకుగాను కంపెనీలు కొంతమంది ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం, వారి ద్వారా అమానవీయ కార్యకలాపాలు చేపట్టడం సాధారణంగా మారుతున్నది. దీనిని అరికట్టకపోతే ఇదొక సామాజిక సమస్యగా పరిణమిస్తుంది. ఈ విషయమై రుణం ఇచ్చే కంపెనీకి (ఆర్.బి.ఐ రెగ్యులేటెడ్ ఎంటిటీ), ఏజెంటుకు (లోన్ సర్వీస్ ప్రొవైడర్-ఎల్.ఎస్.పి) మధ్య తప్పనిసరిగా కాంట్రాక్టు అగ్రిమెంట్ ఉండాలని రిజర్వు బ్యాంకు స్పష్టం చేసింది. అప్పుడే ఏజెంట్ అనైతిక చర్యలకు లోన్ కంపెనీని బాధ్యుని చేయగలుగుతాం. అలాగే రిజర్వుబాంకు రుణానికి సంబంధించిన నియమ నిబంధనలన్నింటిని ముందుగానే రుణగ్రహీతకు తెలియ చేయాలని, రుణం మంజూరు చేసిన వెంటనే, అతని వెంటపడకుండా ఒక 'కూలింగ్ ఆఫ్' కాలం ఉండాలని నిర్దేశించింది.

# శ్రీదేవి చివరి కోరిక.. కుటుంబ సభ్యులు తీర్చారా..?



అతిలోక సుందరి శ్రీదేవి గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తొలుత బాలనటిగా సినిమా రంగంలో అడుగుపెట్టిన శ్రీదేవి, అనంతరం తన అందం, అభినయం, నటనతో భారతీయ సినిమా లోకాన్ని శాసించింది. 300కు పైగా సినిమాల్లో నటించి, "అతిలోక సుందరి''గా అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకుంది. తెలుగు, తమిళ, మళయాళం, హిందీ వంటి భాషల్లో విస్తృతంగా నటించి, కోట్లాది మంది అభిమానుల మనసులు గెలుచుకుంది. అయితే, సినీ ప్రపంచాన్ని తీరని విషాదంలో ముంచెత్తుతూ, 2018 ఫిబ్రవరిలో శ్రీదేవి ఆకస్మికంగా మరణించింది. తన మేనల్లుడి వివాహ కార్యక్రమానికి హాజరవడానికి దుబాయ్ వెళ్లిన సమయంలో, అక్కడి ఓ హోటల్ గదిలో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందింది. ఈ ఘటనతో సినీ పరిశ్రమతో పాటు దేశవ్యాప్తంగా ఆమె అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. అయితే శ్రీదేవి జీవితాంతం తెలుపు రంగును ఎంతో అభిమానించింది. ఆమె నటించిన అనేక సినిమాల్లో, పాటలలోనూ తెలుపు రంగు దుస్తులు కనిపించడం చూస్తే, ఆమెకు ఆ రంగు మీద ఉన్న ప్రేమ స్పష్టమవుతుంది.

ఈ నేపథ్యానుగుణంగానే, శ్రీదేవి తన ఆఖరి కోరికగా "తన అంత్యక్రియలు తెలుపు రంగుతో జరగాలి" అని పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఆమె కుటుంబ సభ్యులు ఈ కోరికను తీరుస్తూ, అంత్యక్రియలన్నీ తెలుపు రంగు పూలతో నిర్వహించారు. ఆమె మృతదేహాన్ని ఉంచిన స్థలాన్ని తెల్ల మల్లెలు, తెల్ల గులాబీలతో అలంకరించారు. అంతిమ యాత్రకు తీసుకెళ్లిన వాహనాన్ని కూడా తెలుపు పువ్వులతో అలంకరించారు. ఈ విధంగా, ఎంతో దుఃఖంలోనూ శ్రీదేవి ఆఖరి కోరికను నెరవేర్చిన ఆమె కుటుంబం, ఆమెకి తగిన గౌరవాన్ని అందించింది. శ్రీదేవి ఈ రోజు మన మధ్య లేకపోయినా, ఆమె సినిమాలు, నటన, ఆమె అందం తెలుగు సహా భారతీయ సినీ ప్రపంచంలో ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

# సినిమా..

## మళ్లీ సినిమాలు చేస్తానంటున్న ఇలియానా..



గోవా బ్యూటీ ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది.

ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి ఇవన్నీ నాకు చాలా ఇష్టం.నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు.

అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.

# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..!



ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది.నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసంకాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావాలన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితం లో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలింగ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన 'మద్రాస్ కేఫ్' ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆతర్వాత 'మనమ్','తొలిప్రేమ','వెంకీమామ', 'ప్రతిరోజూ పండగే', 'సర్దార్','థాంక్యూ' వంటి చిత్రాల్లోనటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా,తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పించుకుంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలుసుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ఇక విమాన చార్జీలకు రెక్కలు..!



న్యూఢిల్లీ: విమాన చార్జీలు భారీగా పెరగనున్నాయి. టికెట్ ధరపై ఒక్కసారిగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారం 50 శాతం పెరగబోతున్నది మరి. ఈ నెల 22 నుంచి ఎకానమీ మినహా మిగతా తరగతుల విమాన టికెట్లపై జీఎస్టీ 18 శాతం పడబోతున్నది. ప్రస్తుతం ఇది 12 శాతంగానే ఉండటం గమనార్హం. దీంతో ఇక ప్రీమియం ఎకానమీ, బిజినెస్ క్లాస్ ప్రయాణికులు 6 శాతం పన్నును అదనంగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఈ నెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో 4 స్లాబుల పన్ను విధానం స్థానంలో 2 స్లాబులనే సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. 12, 28 శాతం స్లాబులను తొలగించి.. 5,18 శాతం స్లాబులనే కొనసాగించాలని తీర్మానించినట్టు సమావేశం అనంతరం జీఎస్టీ కౌన్సిల్ చైర్‌పర్సన్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే ఆరోగ్యానికి హానికరమైనవి, లగ్జరీ వస్తూత్పత్తులు, సేవలపై గరిష్ఠంగా 40 శాతం పన్నును నిర్ణయించినట్టు చెప్పారు. ఆయా వస్తూత్పత్తులు, సేవలపై కొత్త స్లాబుల ప్రకారం మారిన రేట్లు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఉదాహరణకు.. ఈ నెల 24న ప్రయాణించేందుకు, ఈ నెల 4నే మీరు ఓ బిజినెస్ క్లాస్ విమాన సీటును బుక్ చేసుకున్నారు. అప్పుడు మీ టికెట్ ధరపై 12 శాతం జీఎస్టీనే చెల్లించారు. అయితే ఇదే టికెట్‌ను ఈ నెల 23న బుక్ చేసుకుంటే టికెట్ ధరపై 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి వస్తుంది. చార్టర్డ్ అకౌంటెంట్లు దీప్ కొరాడియా, మానస్ చుగ్, అంకిత్ జోషి మాట్లాడుతూ.. 'జీఎస్టీ చట్టంలోని సెక్షన్ 14 ప్రకారం పన్ను రేట్లు మారక ముందు ఇన్వాయిస్, పేమెంట్ జరిగితే.. ఆ పన్ను రేట్లు మారిన తర్వాత సదరు సేవలు పొందినా పాత ధరలే వర్తిస్తాయి' అంటున్నారు. జీఎస్టీ రేట్లు మారకముందు టికెట్ బుక్ చేసుకుని, రేట్లు పెరిగిన తర్వాత ఒకవేళ ఆ టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే సదరు విమానయాన సంస్థ అప్పుడు చెల్లించిన ధర (12 శాతం జీఎస్టీ)నే రిఫండ్ చేస్తుంది. మారిన 18 శాతం రేటుతో చెల్లించదని చార్టర్డ్ అకౌంటెంట్ దీప్ కొరాడియా తెలిపారు. అయితే ఆ విమానయాన సంస్థ అనుసరించే క్యాన్సిలేషన్ చార్జీలు వర్తించే వీలున్నది. అంతేగానీ క్యాన్సిల్ చేసుకున్న టికెట్‌పై గతంలో వసూలు చేసిన జీఎస్టీని తిరిగి రిఫండ్ చేయవద్దని జీఎస్టీ చట్టంలో లేదని కొరాడియా చెప్పారు. కాబట్టి ఏదైనా కారణం చేత టిక్కెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే.. చెల్లించిన జీఎస్టీ సహా ఆ టిక్కెట్ ధరను విమానయాన కంపెనీ తప్పక ఇచ్చి తీరుతుందన్నారు. జీఎస్టీ పెరుగుదల విమానయాన రంగానికి పెద్ద దెబ్బేనని పరిశ్రమ వర్గాలు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కరోనాతో తీవ్రంగా నష్టపోయిన ఏవియేషన్ ఇండస్ట్రీ.. గత కొంతకాలం నుంచే తిరిగి కోలుకుం టున్నదని వారంతా గుర్తుచేస్తున్నారు. అయితే జీఎస్టీ పెంపుతో టిక్కెట్ ధరలు పెరుగుతాయని దీంతో ప్రయాణీకుల సంఖ్య పడిపోవచ్చున్న ఆందోళన ల్ని వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ప్రయాణీకులపై ఆ భారం పడకుండా చూస్తే.. కంపెనీలకు నష్టమని పేర్కొంటున్నారు. ఏదైనా ఈ నిర్ణయం విమానయాన రంగం వృద్ధికి ఇబ్బందేనని చెప్తున్నారు. ఇక ఇప్పటికే పలు అంతర్జాతీయ సంస్థలూ జీఎస్టీ పెంపును విమర్శించిన విషయం తెలిసిందే.

# ఐటీఆర్ గడువు పొడిగించండి

న్యూఢిల్లీ,ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ల దాఖలుకున్న గడువు వచ్చే వారం ముగియనున్న క్రమంలో దాన్ని పొడిగించాలన్న డిమాండ్లు అంతటా పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను ఐటీఆర్ దాఖలుకున్న గడువు ముగుస్తున్నది. అయితే సాంకేతిక, డాటా సరిపోలని సమస్యలు రిటర్న్ దాఖలుదారులను వేధిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే గడువును పొడిగించాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ)ను వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులతోపాటు వాణిజ్య, ప్రొఫెషనల్ సంఘాలు కోరుతున్నాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికీ తీసుకెళ్తున్నారు. చివరకు ఐటీ శాఖ పనితీరు, ఏర్పాట్లపై సొంత పార్టీ నేతల నుంచీ మోదీ సర్కారుకు సెగ తగులుతుండటం గమనార్హం. కాగా, ఈ నెల7 నాటికి కేవలం 4.89 కోట్ల ఐటీఆర్‌లే దాఖలైనట్టు ఆదాయ పన్ను శాఖ పోర్టల్ గణాంకాలు చెప్తున్నాయి. నిజానికి 13.35 కోట్ల మంది వ్యక్తిగత రిజిస్టర్డ్ యూజర్లున్నారు. ఇక వెరిఫై జరిగిన రిటర్నులు 4.63 కోట్లుగానే ఉన్నాయి. వీటిలో 3.35 కోట్ల రిటర్నుల ప్రాసెస్ మాత్రమే జరిగినట్టు అధికారిక లెక్కల్ని చూస్తే అర్థమవుతున్నది.





ఇప్పటికే బాంబే చార్టర్డ్ అకౌంటెంట్స్ సొసైటీ.. ఈ సమస్యలపై సీబీడీటీకి లేఖ రాసింది. ఐటీఆర్ దాఖలు కున్న గడువును పొడిగించాలని డిమాండ్ చేసింది. యాన్యువల్ ఇన్ఫర్మేషన్ స్టేట్‌మెంట్ (ఏఐఎస్), ట్యాక్స్‌పేయర్ ఇన్ఫర్మేషన్ సమ్మరీ (టీఐఎస్), ఫామ్ 26ఏఎస్ లో డాటా మిస్‌మ్యాచ్‌లుంటున్నాయని చార్టర్డ్ అకౌంటెంట్లు, ట్యాక్స్ అడ్వకేట్స్, కన్సల్టెంట్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఇవీ ప్రధాన సమస్యలు** లాగిన్ ఫెయిల్యూర్స్, టైమౌట్స్.అప్‌లోడ్ ఎర్రర్స్, డాటా-వ్యాలిడేషన్ మిస్‌మ్యాచ్,ఈ-వెరిఫికేషన్ సమస్యలు. జీఎస్టీ ఫైలింగ్స్, కంపెనీల చట్టం కింద జరిగే కార్యకలాపాలతో పెరుగుతున్న రద్దీ.నాన్-ఆడిట్ ఐటీఆర్‌లకు గడువు సెప్టెంబర్ 15. 44ఏబీ సెక్షన్ కింద ట్యాక్స్ ఆడిట్ రిపోర్ట్స్‌కు చివరి తేదీ సెప్టెంబర్ 30. ఆడిట్ కేసులలో ఐటీఆర్‌లకున్న ఆఖరు తేదీ అక్టోబర్ 31

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215